RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి , సంపుటి :02, సంచిక : 75 ఎడిటర్ : ఎడిటర్ : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు : 12, శనివారం, 01 ఆగస్టు-2026, వెల : 5/-

# ప్రపంచ స్థాయి పెట్టుబడి కేంద్రంగా హైదరాబాద్

- దేశ జీడీపీలో తెలంగాణ వాటాను పదిశాతం పెంచడమే లక్ష్యం
- పెట్టుబడులకు తెలంగాణ అనుకూలమైన ప్రదేశం
- సిఐఐ ప్రతినిధుల భేటీలో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,జూలై31 : హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడి కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. టోక్యో, న్యూయార్క్‌తో పోటీ పడే తెలంగాణ తమ లక్ష్యమని పేర్కొన్నారు. శుక్రవారం మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సీఐఐ నార్తర్న్ రీజినల్ కౌన్సిల్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు రామకృష్ణారావు హాజరయ్యారు. ముఖ్యమంత్రి మాట్లాడారు. పెట్టుబడులకు అత్యంత సురక్షిత రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. రండి... తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి అని పిలుపునిచ్చారు. 2047 నాటికి తెలంగాణ రైజింగ్ చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని వ్యాఖ్యానించారు.దేశ జీడీపీలో తెలంగాణ వాటాను పదిశాతానికి పెంచడమే తమ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. 2037 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మారుస్తామని చెప్పుకొచ్చారు. పాలసీ పెరాలసిస్ తెలంగాణలో లేదని అభిప్రాయపడ్డారు. మంచి విధానాలు ఏ పార్టీవైనా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. క్యూర్,ప్యూర్, రేర్ మోడల్‌తో తెలంగాణను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. 360 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్డును పారిశ్రామికంగా విస్తరణ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. భారత్ ఫ్యూచర్ సిటీ మచిలీపట్నం 12 లేన్ల రహదారిగా విస్తరిస్తున్నట్లు వివరించారు. తయారీ, సేవలు, వ్యవసాయ రంగాల్లో భారీ పెట్టుబడులకు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. తెలంగాణకు మూడు బు÷-లలెట్ రైళ్లు రానున్నాయని సీఎం వివరించారు. ఏఐ సునామీకి తగ్గట్లుగా స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో ఉద్యోగ నైపుణ్యాలను పెంచుతున్నామని చెప్పుకొచ్చారు. ఏటీసీల్లో చదివిన వారికి వందశాతం ఉద్యోగాలు కల్పించడమే తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. తెలంగాణలో అమెజాన్, అదానీ సంస్థలు భారీ పెట్టుబడులు పెడుతున్నాయని వెల్లడించారు. 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నట్లు వివరించారు. ప్రపంచ టాప్-500 కంపెనీలను తెలంగాణకు తీసుకురావడమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. 'థింక్ గ్లోబల్ ..ఇన్వెస్ట్ లోకల్ అంటూ పెట్టుబడిదారులకు సీఎం పిలుపునిచ్చారు. తెలంగాణ అంటే వ్యాపారమని... ఇప్పుడు రైజింగ్ తెలంగాణ అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఆయిల్ పామ్ విస్తరణలో అలసత్వం సహించం

- లక్ష్య సాధనలో విఫలమైన కంపెనీలపై కఠిన చర్యలు
- ఇప్పటికే కంపెనీలకు పలుమార్లు నోటీసులు
- పురోగతి లేని కంపెనీలను తొలగించడానికైనా ప్రభుత్వం సిద్ధం.
- ప్రతి రైతుకు సకాలంలో మొక్కల పంపిణీ
- క్షేత్రస్థాయిలో సాంకేతిక సహాయం అందాలి
- కంపెనీల పనితీరుపై మంత్రి తీవ్ర అసంతృప్తి



హైదరాబాద్,జూలై31 : తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆయిల్ పామ్ సాగు విస్తరణ కార్యక్రమంలో నిర్లక్ష్యం, అలసత్వానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తావులేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశిరచిన లక్ష్యాల సాధనలో విఫలమవుతున్న ఆయిల్ పామ్ కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ సెక్రటరీ కె. సురేంద్ర మోహన్‌ను ఆదేశించారు.శుక్రవారం సచివాలయంలో ఆయిల్ పామ్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సెక్రటరీ కె. సురేంద్ర మోహన్, ఆయిల్ ఫెడ్ ఎండి యాస్మిన్ బాషా, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో 85 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు కేవలం 17,090 ఎకరాలలో మాత్రమే సాగు నమోదైందని, అంటే లక్ష్యంలో సుమారు 20 శాతం మాత్రమే పురోగతి సాధించడంపై అత్యంత నిరాశ కలిగించే విషయమని అన్నారు. ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తున్నప్పటికీ కంపెనీలలో ఆశించిన స్థాయిలో చిత్తశుద్ధి కనిపించడం లేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరఫున ఇప్పటికే పలుమార్లు కంపెనీలతో సమావేశాలు నిర్వహించి, ఆయిల్ పామ్ విస్తరణను అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, కంపెనీల పనితీరులో ఎలాంటి మార్పు కనిపించడంలేదని మంత్రి అన్నారు. రైతులు పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్న సమయంలో కంపెనీలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు.పనితీరు సరిగా లేని కంపెనీలకు ఇప్పటికే పలుమార్లు నోటీసులు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. జగిత్యాల జిల్లాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న లోహియా కంపెనీకి, గద్వాల, నారాయణపేట, జనగామ జిల్లాలలో పనిచేస్తున్న ఆయిల్ ఫెడ్‌కు నాలుగు సార్లు నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా పెద్దపల్లి జిల్లాలో పనిచేస్తున్న తిరుమల కంపెనీకి, భూపాలపల్లి, ములుగు, వనపర్తి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రియూనిక్ కంపెనీకి, హనుమకొండ, వరంగల్ జిల్లాలలో పనిచేస్తున్న రామ్ చరణ్ కంపెనీకి మూడు సార్లు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న గోద్రెజ్ కంపెనీకి రెండు సార్లు నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. అలాగే విశ్వతేజ్ కంపెనీకి ఐదు సార్లు, కేన్ బయో కంపెనీకి ఆరు సార్లు, పతంజలి కంపెనీకి ఆరు సార్లు, మాట్రిక్స్ కంపెనీకి ఐదు సార్లు, సువేన్ ఆగ్రో కంపెనీకి మూడు సార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ కంపెనీలలో ఆశించిన మార్పు కనిపించలేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పతంజలి, లోహియా, కేన్ బయో, మాట్రిక్స్ కంపెనీల పరిధిలోని కొన్ని జిల్లాలను గతంలోనే తొలగించి ఇతర కంపెనీలకు అప్పగించినప్పటికీ, కంపెనీలు ఇంకా బాధ్యతాయుతమైన వైఖరి కనిపించడంలేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష్య సాధనలో వెనుకబడిన ఏ కంపెనీ అయినా వారి పరిధిలోని జిల్లాలను తగ్గించడానికైనా లేక పూర్తిగా తొలగించడానికైనా రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడదని, అలాగే మెరుగైన పనితీరు కనబరిచే కంపెనీలకు మరికొన్ని జిల్లాలను అప్పగించే ఆలోచనకు ప్రభుత్వం సిద్ధం ఉందని అన్నారు. ప్రభుత్వ సంస్థ అయిన ఆయిల్ ఫెడ్‌కు కూడా ఎలాంటి మినహాయింపు ఉండదని, పనుల్లో పురోగతి లేకుంటే ఆ సంస్థ పరిధిలోని జిల్లాలను కూడా ఇతర సంస్థలకు లేక కొత్త సంస్థలకు అప్పగించే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో మొక్కల లభ్యతపై కూడా మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. ఆగస్టు నెలలో మొక్కల కొరత ఎదురయ్యే అవకాశం ఉన్న కంపెనీలు ముందస్తుగా ఇతర కంపెనీల నుంచి మొక్కలను కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ల్గ÷తు మొక్కలు కోరిన వెంటనే అందించే స్థాయిలో ప్రతి కంపెనీ సిద్ధంగా ఉండాలని సూచించారు.

# డా.నోరి దత్తాత్రేయుడు పద్మభూషణ్



- దేశానికే గర్వకారణం: కేంద్ర హోంమంత్రి అమిత్ షా

హైదరాబాద్,జూలై31 : తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు (వైద్యం), ప్రముఖ ఆంకాలజిస్ట్, క్యాన్సర్ వైద్య నిపుణులు డా. దత్తాత్రేయుడు నోరికి భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక 'పద్మభూషణ్' పురస్కారాన్ని ప్రదానం చేయడం పట్ల కేంద్ర హోంమంత్రి అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. వైద్య రంగంలో ఆయన చేసిన విశేష సేవలకు గుర్తింపుగా దక్కిన ఈ పురస్కారం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, డా. నోరికి హోంమంత్రి ఒక ప్రత్యేక అభినందన లేఖను పంపారు. క్యాన్సర్ చికిత్స, పరిశోధన రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా కొత్త ప్రమాణాలు నెలకొల్పి, ఎంతో మందికి పునర్జన్మ ప్రసాదించిన డా. నోరి సేవలను అమిత్ షా ఈ లేఖలో విశేషంగా కొనియాడారు. విజ్ఞానం, సేవ, సహానుభూతి కలబోసిన ఆయన వైద్య ప్రయాణం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పద్మ పురస్కారాలకు సరికొత్త అర్థం చేకూరిందని హోంమంత్రి స్పష్టం చేశారు. ౖ÷శివలం ప్రశంసల కోసం కాకుండా, సమాజ శ్రేయస్సే ధ్యేయంగా పనిచేసే నిజమైన మౌన సాధకులకు, కర్మయోగులకు నేడు ఈ జాతీయ పురస్కారాలు దక్కుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రోగుల సంక్షేమం పట్ల డా. నోరి కనబరుస్తున్న అంకితభావం కేవలం ఒక వ్యక్తిగత విజయం కాదని, అది స్వార్థరహిత విలువలపై నిలబడి దేశ ప్రగతికి దిశానిర్దేశర చేసే దేశభక్తికి నిదర్శనమని హోంమంత్రి అన్నారు. పరోపకారం విశిష్టతను తెలిపే సంస్కృత శ్లోకాన్ని ఉదహరించిన శ్రీ అమిత్ షా... డా. నోరి సంపూర్ణ ఆరోగ్యంతో, దీర్ఘాయుష్షుతో మరింత కాలం పాటు సమాజానికి తన అమూల్యమైన సేవలను అందించాలని ఆకాంక్షించారు.

# గోదావరి వరద ఉధృతి

- ముందస్తు చర్యలకు మంత్రి పొంగులేటి ఆదేశం
- గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయండి
- ఖమ్మం కలెక్టర్‌కు మంత్రి పొంగులేటి ఆదేశాలు



హైదరాబాద్,జూలై31 : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరి నదికి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో, గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార / పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి శుక్రవారం సాయింత్రం ఖమ్మం జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకరతో టెలిఫోన్‌లో మాట్లాడి, గోదావరి వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం వేగంగా పెరుగుతున్న దృష్ట్యా నదీ పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. అలాగే ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వాములుగా చేయాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైతే వరద ముప్పు ఉన్న గ్రామాల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని మంత్రి ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, వైద్య సేవలు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా యంత్రాంగం, రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ, ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. లాశయాలకు భారీగా వరద నీరు చేరుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు ప్రాజెక్టుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, దిగువ ప్రాంత ప్రజలకు ముందస్తు సమాచారం అందిస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని, వదంతులను నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చినందున మూడవ ప్రమాదహెచ్చరిక జారీ చేశామని, ఎగువ నుంచి వచ్చి చేరుతున్న భారీ వరదతో నీటి మట్టం మధ్యాహ్నానికి ఏకంగా 48 అడుగులకు చేరుకుందని ఈ సందర్భంగా కలెక్టర్ మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చారు. 11,44,507 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నామని చెప్పారు.

# బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది కన్నుమూత

- చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి
- అభిమాన నాయకుడు మరణంతో విషాదం



వరంగల్,జూలై31 : తెలంగాణ ఉద్యమ కెరటం, కేసీఆర్ ప్రధాన అనుచరుడు, నర్సంపేట రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలి చిన రైతు బాంధవుడు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర సాధనలో తనదైన ముద్ర వేసి అందరి మన్ననలు పొందిన ఉద్యమ నేత, నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇకలేరు. ఈ వార్తను నర్సంపేట ప్రజలే కాదు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు సైతం జీర్ణించుకోలేక పోతు న్నారు. ఈ నెల 26న తీవ్రమైన గుండె పోటు రావడంతో వెంటనే హనుమ కొండలోని రోహిణి ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్, మరో మాజీ మంత్రి హరీశ్ రావు దగ్గరుండి హైదరాబాద్‌కు తరలించారు. గత ఐదు రోజులుగా చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున ఉదయం 12 గంటల 51 నిమిషాలకు కన్నుమూశారు. తమ అభిమాన నాయకుడు, ఉద్యమ సారథి పెద్ది సుదర్శన్ రెడ్డి ఇకలేరనే విషయాన్ని నర్సంపేటతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు నమ్మలేకపోతున్నారు. పెద్ది అకాల మరణం వరంగల్ జిల్లాలో విషాదాన్ని నింపింది. ఆయన మృతికి ఉమ్మడి వరంగల్‌తో పాటు యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా తమ నివాళులు అర్పిస్తున్నారు.

# నాంపల్లి ఎసిబి కోర్టుకు హాజరైన కెటిఆర్

- ఫార్ములా ఈ రేస్ కేసు తదుపరి విచారణ 25కు వాయిదా

హైదరాబాద్,జూలై31 : ఫార్ములా-ఈ రేస్ కేసు విచారణలో భాగంగా నాంపల్లి ఏసీబీ కోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఈ విచారణకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరయ్యారు. ఏసీబీ కోర్టు నోటీసులతో తొలిసారిగా విచారణకు కేటీఆర్, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి హాజరయ్యారు. ఫార్ములా-ఈ రేస్ కేసులో ఇప్పటికే చార్జ్‌షీట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. కార్ రేస్‌తో ఊఓఆంకు రూ.54.88 కోట్ల నష్టం జరిగిందని చార్జ్‌షీట్‌లో ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. కేటీఆర్, ఐఏఎస్ అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఈఇక్ష కంపెనీని నిందితులుగా ఏసీబీ అధికారులు ఈ కేసులో చేర్చారు. ఛార్జ్‌షీట్ ధాఖలు చేసిన తర్వాత మొదటి కేసును న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ ఛార్జ్‌షీట్‌ను పరిగణలోకి తీసుకున్నామని కోర్టు తెలిపింది. తదుపరి ఈ కేసులో ట్రయల్ మొదలు పెట్టనుంది. తదుపరి విచారణను ఆగస్టు25వ తేదీకి ఏసీబీ కోర్టు వాయిదా వేసింది. కేటీఆర్ లక్ష పూచీకత్తు , 2 షూరిటీస్ సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది.



# భద్రాచలం వద్ద గోదావరి వరద ఉధృతి

- ఆ జిల్లా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన మంత్రి తుమ్మల
- చరవాణి ద్వారా జిల్లా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసిన మంత్రి తుమ్మల



ఖమ్మం, నేటి శుభోదయ :
భద్రాచలం వద్ద గోదావరి వరద ఉధృతి పెరగటంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆ జిల్లా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. పైనుంచి వస్తున్న వరద ప్రవాహంతో భద్రాచలం వద్ద గోదావరి గంట గంటకు పెరుగుతూ ఉంది. ఇప్పటికే మొదటి ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేశారు. మధ్యాహ్నం కల్లా రెండవ ప్రమాద హెచ్చరికను జారీజేసే అవకాశం ఉన్న దృష్ట్యా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, పోలీస్ యంత్రాంగానికి చరవాణి ద్వారా కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి తుమ్మల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ రాత్రి గాని రేపు ఉదయానికి కానీ వరద ప్రవాహం గంట గంటకు పెరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులైన ఎదుర్కోటానికి యంత్రాంగం సిద్ధంగా ఉండాలని మంత్రి తుమ్మల ఆదేశాలు ఇచ్చారు.

# ప్రత్యేక సమగ్ర సవరణలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలి : చామల రఘుపతి రెడ్డి



వికారాబాద్ జూలై 31 నేటి శుభోదయ
వికారాబాద్: ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి ఓటరు తప్పనిసరిగా భాగస్వామి కావాలని వికారా బాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక సమగ్ర సవరణ కన్వీనర్ చామల రఘుపతి రెడ్డి పిలుపునిచ్చారు. వికారా బాద్ నియో జకవర్గంలోని మొత్తం 284 పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం నమోదు ప్రక్రియ పూర్తి చేయడమే లక్ష్యంగా అధికా రులు, పార్టీ నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. మండలాల వారీగా ఇప్పటివరకు నమోదైన పురోగతిలో మర్పల్లి 79.03 శాతం, మోమిన్‌పేట్ 77.40 శాతం, వికారాబాద్ గ్రామీణం 85.65 శాతం, వికారాబాద్ పట్టణం 64.96 శాతం, ధరూర్ 82.60 శాతం, కోటపల్లి 81.54 శాతం, బంట్వరం 81.45 శాతం నమోదు అయినట్లు వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియమించిన బూత్ స్థాయి ప్రతినిధులు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో చురుకుగా పాల్గొంటూ ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తున్నారని తెలిపారు. ఇంకా గృహగణన దరఖాస్తు పత్రాలను సమర్పించని ఓటర్లు ఎవరైనా ఉంటే వెంటనే సంబంధిత బూత్ స్థాయి అధికారికి అందజేయాలని సూచించారు. దేశంలో నివసించే ప్రతి అర్హత కలిగిన పౌరుడికి ఓటు హక్కు ఉండేలా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆగస్టు 3లోపు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకునేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రత్యేక సమగ్ర సవరణ పర్యవేక్షకులు, బూత్ స్థాయి ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చామల రఘుపతి రెడ్డి కోరారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



ఖమ్మం, నేటి శుభోదయ :
తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి విశిష్ట పాత్ర పోషించారని, ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సేవకు అంకితమైన నాయకుడిగా గుర్తింపు పొందారని కొనియాడారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు చిరస్మర ణీయమని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధిగా, పార్టీ నాయకుడిగా ఆయన చూపిన నిబద్ధత, అంకిత భావం బీఆర్ఎస్ శ్రేణులకు ఆదర్శప్రాయమని తెలిపారు. ఆయన మరణం పార్టీకి, తెలంగాణ రాజకీయాలకు తీరని లోటని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని వారికి ప్రసాదిం చాలని భగవం తుడిని ప్రార్థించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నామ నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

# పదవి విరమణ పొందిన ఎస్.ఐ. సయ్యద్ అమీర్ ఆలీకి ఘన సన్మానం



ఖమ్మం, నేటి శుభోదయ
పోలీసు శాఖలో ఎస్.ఐ.గా పదవి విరమణ పొందిన సయ్యద్ అమీర్ ఆలీని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ కమి టీ సభ్యులు ఘనంగా సన్మానించారు. పోలీస్ శాఖలో అందించిన విశిష్ట సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించి, పూల బోకేలు అందజేశారు. అనంతరం వాకర్స్ కమిటీ అధ్యక్షులు రామనాథం మాట్లాడుతూ సయ్యద్ అమీర్ ఆలీ తన పోలీస్ శాఖ ఉద్యోగ జీవితంలో నిబద్ధత, నిజాయితీతో విధులు నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా పాల్గొని ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ సభ్యులు, విశ్రాంతి ఎం.ఇ.ఓ. పెద్దా రెడ్డి, సొంటి వెంకట్, మంద వెంకటేశ్వర్లు, వి.విజయ కుమార్, పండు శ్రీనివాస్, నర్సింహారావు,షఫీ, మూర్తి, శ్రీనివాస్ రెడ్డి, సాంబశివరావు, సుదర్శన్ రెడ్డి, వెంకట్ బాబు, పాల్గొని సయ్యద్ అమీర్ ఆలీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పుష్కరాల ఏర్పాట్లపై ఎమ్మెల్యే దృష్టి

- దేవస్థానం అభివృద్ధి పనుల పరిశీలన.
- వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలం కల్పించాలని అధికారులకు సూచన...





భద్రాద్రికొత్తగూడెంజిల్లాప్రతినిధి,జూలై31, (నేటి శుభోదయ),
భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శుక్రవారం పరిశీలించారు. విస్తా కాంప్లెక్స్, కరకట్ట డ్రైనేజీ స్లూయిస్‌లను సందర్శించి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో పాటు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పుష్కరాల నాటికి భక్తులకు అవసరమైన అన్ని మౌలిక సదుపా యాలు సిద్ధంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. విస్తా కాంప్లెక్స్‌లోని దుకాణాలను తొలగించాల్సిన అవసరం ఉందని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అక్కడి వ్యాపారులు తమ జీవనోపాధికి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయంగా వ్యాపారం చేసుకునేందుకు స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ స్థలం కేటాయించే అంశాన్ని సానుకూలంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరిశీలన కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, పంచాయతీ కార్యదర్శి సి.హెచ్. శ్రీనివాసరావు, దేవస్థానం కార్యనిర్వహ ణాధికారి దామోదర్, ఇరిగేషన్ ఈఈ, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేటలో ఘనంగా మున్నూరు కాపు సంఘం బోనాల ఊరేగింపు







## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చింత సాయినాథ్

నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి
సదాశివపేట పట్టణంలో ఆషాఢ మాసం సందర్భంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోనాల ఊరే గింపు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఊరేగింపులో పోతురాజుల విన్యా సాలు డప్పు చప్పుళ్లు, సాంప్రదాయ కళారూపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చింత సాయినాథ్ భక్తులతో కలిసి ఉత్సాహంగా చిందులు వేస్తూ బోనాల సంబరాల్లో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అమ్మవారి కృపతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చీల మలన్న , నగేష్, రాజు,పవన్ మున్నూరు కాపుసంఘం నాయకులు,ప్రజాప్రతినిధులు,పార్టీనాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డ్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం, నేటి శుభోదయ :ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మాని ంచి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయం లో జరిగిన సన్మాన కార్యక్ర మంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా వివిధ విభా గాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవల ందించారారని పోలీస్ కమీ షనర్ కొనియాడారు. విధి నిర్వహణలో తోడ్పాటు అం దించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినం దించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురా రోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షిం చారు. ఉద్యోగ విరమణ పొందిన వారు వి.హను మంత రావు, ఏఎస్ఐ జి. చిన్నప్ప, ఏఎస్ఐ, టి.ప్రసాదరావు, ఎఎస్ఐ, ఎన్. జయబాబు, ఏఎస్ఐ, కె. దాతురామ్, హెచ్‌సి , జె. జానయ్య, హెచ్‌సి యండి. అబ్దుల్ ఘనీ పాషా, హెచ్‌సి టి. రమేష్, ఏఆర్ హెచ్‌సి పి. సుంద రాచార్యులు, హెచ్‌సి పి. శ్రీనివాస్ రావు (హోంగార్డ్)లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అడి షనల్ డీసీపీ రామాను జం,ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఆర్ఐలు కామరాజు, సురేష్, ఖమ్మం జిల్లా హోంగార్డు సంక్షేమ సంఘం అధ్యక్షులు బంక శ్రీను,జాతీయ ఉపాధ్యక్షులు సిసి 21 ఈ.వెంకటేశ్వర్లు, సంక్షేమ సంఘం సీనియర్ అడ్వైజర్ డి రమేష్ పాల్గొన్నారు.

# సీఎంగా కల్వకుంట్ల కవితను చేయడమే తమ లక్ష్యం



- ఉప్పల్ నియోజకవర్గం తెలంగాణ రక్షణ సేన ఇంచార్జ్ పంజీరాయ్ శ్రమణ్ దేవ్
- ఉప్పల్ బ్యాంక్ కాలనీలో ప్రత్యేక సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు ఈగ సంతోష్ ముదిరాజ్

ఉప్పల్, నేటి శుభోదయ, జులై 31
తెలంగాణ తొలి మహిళా ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల కవితను చెయ్యడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని తెలంగాణ రక్షణ సేన ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ శ్రమణ్ దేవ్ అన్నారు. హైదరాబాద్ ఉప్పల్ బ్యాంక్ కాలనీలో పంజీరాయ్ శ్రమణ్ దేవ్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు ఈగ సంతోష్ ముది రాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈగ సంతోష్ మాట్లాడుతూ... పేద ప్రజల అభ్యున్నతి కోసం కవితక్క ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందనీ, అందులో భాగంగా యువకుడు, విద్యావం తుడు శ్రమన్ దేవ్‌ను ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్‌గా నియమించడం అభినందనీయం అని అన్నారు. శ్రమణ్ దేవ్ మాట్లాడుతూ. తెలంగాణ ఆత్మగౌరవం, సంస్కృతి రక్షణ, యువత కు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చేందుకు అన్ని వర్గాలను కలుపుకుని కవితక్క తో కలిసి పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు ఒర్సు బాలకృష్ణ, రక్షణ సేన నాయకులు కృష్ణ నాయక్, రంగు శేఖర్ గౌడ్,సాగి శ్రీనివాస్,కాయ శంకర్, కటారి సతీష్ పాల్గొన్నారు.

# 15 ఏళ్లలోపు ఆడపిల్లలకు ఉచితంగా హెచ్‌పివి వ్యాక్సిన్






- ఎస్ అర్ పాఠశాలలో కార్యక్రమాన్ని ప్రారంభించిన వైద్యధికారి

ఖమ్మం, నేటి శుభోదయ :
ప్రభుత్వం ఆదేశాల మేరకు ఖమ్మంలో నిర్వహిస్తున్న హెచ్పీవీ వ్యాక్సినేషన్లో భాగంగా భాగంగా శుక్రవారం యూపీహెచ్సీ వెంకటేశ్వర్ నగర్ ఆధ్వర్యంలో (మమత రోడ్డు ఉన్న పాత మమత మెడికల్ కళాశాల,) ఎస్ఆర్ పాఠశాలలో వ్యాక్సినేషన్ కార్య క్రమంలో నిర్వహించడం జరిగింది. వైద్యాధికారి డాక్టర్ ఐ దేవిశ్రీ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో 14 ఏళ్ళు నిండిన ఆడపిల్లలకు ఉచితంగా వ్యాక్సిన్ వేశారు. గర్భశయ క్యాన్సర్ వ్యాధిని నివారించే లక్ష్యంతో హెచ్‌పివి వ్యాక్సిన్‌ను 14 ఏళ్ళు నిండిన ప్రతీ బాలికకు వేస్తున్నట్టు వెల్లడించారు. దీనివల్ల ఎలాంటి చెడు ప్రభావాలు ఉండవని చెప్పారు. అర్హులైన ప్రతీ బాలికకు వ్యాక్సిన్ అందజేయాలని ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగానే తాము అన్ని పాఠశాలల్లో వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆమె వెల్లడించారు. దీనికి పాఠశాలల యాజమాన్యాలు, తల్లి, దండ్రులు బాధ్యత తీసుకోవాలని కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు కృషిచేయాలని కోరారు. ముందుగా డాక్టర్ దేవిశ్రీ విధార్థులు, పాఠశాల సిబ్బంది, పిల్లల కుటుంబ సభ్యులకు ఈ వ్యాక్సిన కార్యక్రమంపైన అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ దేవిశ్రీ తోపాటు సూపర్ వైజర్ జడ్ ఎస్ జయపాల్, పాఠశాల ప్రిన్సిపల్ ఎన్ మధు, కో ఆర్డినేటర్ బి హిమబిందు, ఇంచార్జ్ జి శ్వేత, ఏ ఎన్ ఎంలు బి సంధ్య, రహీంబి, ఆశకార్యకర్తలు రామాదేవి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యం బాగాలేకపోయినా.. విధి నిర్వహణకే ప్రథమ పీఠం





## పోత్నూర్ రేషన్ డీలర్ బాలయ్య ఉదారత

నేటి శుభోదయ ప్రతినిధి నిజామాబాద్ రూరల్ సిరికొండ జులై 31: బాధ్యతాయుతమైన విధి నిర్వహణకు, ప్రజాసేవకు అనారోగ్యం అడ్డురాదని నిరూపించారు నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం పోత్నూర్ గ్రామ రేషన్ డీలర్. దర్శనం బాలయ్య,తన శరీరం సహకరించకున్నా, అనారోగ్యంతో బాధ పడుతున్నప్పటికీ ప్రజా సేవయే పరమావధిగా భావించి ఇంటింటికీ తిరుగుతూ ఈ-కేవైసీ (e-KYC) ప్రక్రియను శ్రద్ధగా నిర్వహిస్తున్నారు.ప్రభుత్వం చేపడుతున్న ఈ-కేవైసీ ప్రక్రియలో కార్డుదారులు, ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు దివ్యాంగులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఆయన స్వయంగా ఇళ్లకు వెళ్తున్నారు. పాయింట్ ఆఫ్ సేల్ (e-PoS) మిషన్‌ను చేతపట్టుకుని ప్రతి ఒక్కరి వేలిముద్రలను నమోదు చేస్తూ ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు.ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ సకాలంలో నమోదు ప్రక్రియ పూర్తి చేసి, రేషన్ లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయన చూపిస్తున్న చొరవను, బాధ్యతాహిత వైఖరిని గ్రామస్థులు మరియు లబ్ధిదారులు విశేషంగా కొనియాడుతున్నారు.అందిస్తున్న సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# పట్నం మహేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



షాబాద్ జులై 31 నేటి శుభోదయ
తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తల్లి పట్నం రుక్కమ్మ ఇటీవల మృతి చెందడంతో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ శుక్రవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పట్నం రుక్కమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సాట్ చైర్మన్ శివసేన రెడ్డి పాల్గొని నివాళులర్పించారు.

# పదవీ విరమణతో సేవలు ముగిసినా.. సమాజానికి సేవ కొనసాగించాలి:

## మల్కాజిగిరి పోలీసు కమిషనర్ బి. సుమతి



నేటి శుభోదయ నేరెడ్ మెట్,మల్కాజిగిరి కమిషనరేట్ , జూలై 31: పదవీ విరమణ ఉద్యోగ జీవితానికే పరిమితమని, సమాజ సేవకు కాదని మల్కాజిగిరి పోలీసు కమిషనర్ బి. సుమతి అన్నారు. కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం పదవీ విరమణ పొందిన ఏడుగురు పోలీసు అధికారులను సన్మానించి మాట్లా డారు. పోలీసు శాఖకు వారు అందించిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సమయం గడుపుతూ, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడంతో పాటు తమ అనుభవాన్ని సమాజ ప్రయోజనాలకు వినియో గించాలని సూచించారు.పదవీ విరమణ పొందిన అధికారులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన అన్ని పదవీ విరమణ ప్రయో జనాలు ఎలాంటి జాప్యం లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో వారు పోషించిన పాత్ర పోలీసు శాఖకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉప్పల్ ట్రాఫిక్ ఎస్ఐ పి. ముత్తయ్య, ఎస్ఐ ఎం. శ్రీనివాస్, నేరేడ్మేట్ ఎస్ఐ డి. సుధాకర్, సహాయ రిజర్వు ఉప నిరీక్షకులు టి.వి. చల్మయ్య, ఆర్. పాండురంగం, సయ్యద్ హస్మత్, సహాయ ఉప నిరీక్షకుడు కె. గోపాల్‌ను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమం లో అడ్మిన్ డీసీపీ ఇందిర, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ నరసింహారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రవీంద్రరెడ్డి, అడ్మిన్ సీఏవోలు శ్రీనివాస్, శ్రీనివాస్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్. భద్రారెడ్డి, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, పోలీసు అధికారులు, సిబ్బంది.

# రేషన్ కార్డు దారులకు శుభవార్త

## E- KYC ఆగస్టు 31 వరకు పొడిగించిన ప్రభుత్వం

నేటి శుభోదయ జూలై 31: రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం శుభవార్త తెలియజేసింది. E - KYC గడువు ఇవాళ్టి తో ముగియనుండగా దీనిని ఆగస్టు 31 వరకు పొడిగించింది. విజ్ఞప్తుల విన్నపం,సర్ ప్రక్రియ కొనసాగుతుండడం మరియు భారీగా వర్షాలు నడుస్తున్న కారణం తో ఈ వెసులుబాటు కల్పిస్తున్నట్టు తెలిపింది. కాగా రేపటి నుండి జు-ఖ్జ తో సంబంధం లేకుండా రేపు 1 వ తేది నుండి మూడు నెలల బియ్యం ఒకేసారి ఇవ్వనుంది.




# వాటర్ ప్లాంట్ ప్రారంభించిన మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్

ఖమ్మం, నేటి శుభోదయ : ఖమ్మం నగర కార్పొరేషన్ 2వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ మదర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వాటర్ ప్లాంట్ ను మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా బచ్చు విజయ్ కుమార్, స్థానిక నాయకులతో కలిసి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి, ప్లాంట్‌లోని మోటార్లను ఆన్ చేసి తాగు నీటి సరఫరాను ప్రారంభించారు. అనంతరం ప్లాంట్‌ను పరి శీలించి, ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన తాగునీటిని అందిం చే లక్ష్యంతో ఈ సేవలను ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం షేక్ మదర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, ఆయన ప్రారంభించిన ఈ నూతన వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, అయ్యప్ప రెడ్డి, నాయకులు చిలుమూరు కోటి , సద్దాం షేక్, మాటేటి కిరణ్, ఎండి ఫయజ్ , హెచ్. ప్రసాద్, హెచ్



వెంకటేశ్వర్లు, డివిజన్ నాయకులు బిఎస్ఎన్ రెడ్డి, మెడబోయిన పెద్ద మల్లేశం, కాట్రాల దినేష్, మెడబో యిన ఉపేందర్, కొచ్చర్ల రాజు, కోట్నాల ఉపేంద్ర చారి, కొట్టే నాగేంద్ర



బాబు, వంగర కొండల్,గాజుల అనిల్, తోట సుధాకర్, గెలవయ్య , తంగిల్లపల్లి శ్రీనివాస్ తీగల సతీష్ గౌడ్, మిర్యాల రమేష్, కొల్లేరీ సురేష్,కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశం

## పాల్గొన్న ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్

ఖమ్మం, నేటి శుభోదయ :
యువజన కాంగ్రెస్ సంస్థను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించడం లక్ష్యంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వేజండ్ల సాయికుమార్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ సంస్థను గ్రామ స్థాయి వరకు మరింత బలోపేతం చేయడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. యువత సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.సమావేశంలో సంస్థాగత బలోపేతానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రతి నెల 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు



అసెంబ్లీ స్థాయి సమీక్ష సమావేశాలు, 20వ తేదీ నుండి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించాలని, నిర్వహించిన ప్రతి సమావేశాన్ని విత్ ఐవైసి యాప్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని నిర్ణయించారు.అదే విధంగా పట్టణ ప్రాంతాల్లో యువజన కాంగ్రెస్ కార్యకలాపాలను విస్తరించడం, సర్ అంశంపై కార్యాచరణ చేపట్టడం, అలాగే



ఆగస్టు నెలాఖరు నాటికి గ్రామ స్థాయి వరకు అన్ని యువజన కాంగ్రెస్ కమిటీలను పూర్తి చేయడం లక్ష్యంగా రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర నాయకత్వం నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతంగా అమలు చేసి, యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడానికి ఖమ్మం జిల్లా నుంచి పూర్తి స్థాయిలో కృషి చేస్తామని వేజండ్ల సాయికుమార్ తెలిపారు.

# రోటరీ క్లబ్ సదాశివపేట వారి ఆధ్వర్యంలో మొక్కల నాటే కార్యక్రమం

నేటి శుభోదయ, సదాశివపేట సంగారెడ్డి ప్రతినిధి
వాతావరణ సమతుల్యతను కాపాడడమే ధ్యేయంగా సదాశివపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిజాంపూర్ రోడ్డులోని సరస్వతి శిశుమందిర్ పాఠశాల ఆవరణంలో భారీగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పర్యావరణ ప్రాజెక్ట్‌లో భాగంగా పాఠశాల ప్రాంగణంలో 50కి పైగా మామిడి, పనస, కొబ్బరి మొక్కలను క్లబ్ సభ్యులు నాటారు.కాలుష్య నివారణకు మొక్కలు తప్పనిసరి.. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు ఓదెల ప్రభు గుప్త, నియమిత కార్యదర్శి మఠం రాచన్న స్వామి మాట్లాడుతూ.. రోజురోజుకూ పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని అరికట్టడానికి, ప్రజలకు స్వచ్ఛమైన గాలి అందడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం తప్పనిసరి అని పిలుపు నిచ్చారు. అనంతరం కాలుష్య కోరల నుండి పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలనే అంశంపై పాఠశాల విద్యార్థులకు ప్రత్యే క అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ము ఖ్యులుఈ



పర్యావరణ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రముఖుల ఓదెల ప్రభు గుప్త (రోటరీ క్లబ్ అధ్యక్షులు), మఠం రాచన్న స్వా మి (నియమిత కార్యదర్శి), ముంద్రా వేణుగోపాల్(కోశాధికారి),దిద్గే వినో



ద్,తంగడపల్లిలక్ష్మణ్,SBశరత్చంద్ర(సర్వీస్‌డ ఎన్విరా న్మెంట్‌ప్రోగ్రామ్ డైరెక్టర్లు)మాశెట్టి ప్రవీణ్, బచ్చు సత్యనారాయణ (క్లబ్ సభ్యులు)పాఠశాలఉపాధ్యాయులు, విద్యార్థులు.పాల్గొన్నారు.

# పెండింగ్ డిఏలు ,పిఆర్సి ని వెంటనే ప్రకటించాలి

## పిఆర్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు

ఖమ్మం, నేటి శుభోదయ :
అనేక సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్నటువంటి డీఏలను, పిఆర్సిని వెంటనే ప్రకటించాలని పిఆర్టియు జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు .శుక్రవారం కామేపల్లి మండలంలో పిఆర్టియు సభ్యత్వం, జనరల్ ఫండ్ క్యాంపెయినింగ్లో వివిధ స్కూళ్లలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వారికి తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలని ,ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ కోసం వెంటనే నోటిఫికేషన్ వెయ్యాలని,అదేవిధంగా 2016 సంవత్సరం వేసవిలో మధ్యాహ్న భోజన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు మంజూరు చేయాలని , ఉపాధ్యాయులకు బదిలీలతో కూడిన పదోన్న తులు ఇప్పించాలని కోరారు .ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన జిపిఎఫ్ ,టీఎస్జి




ఎల్ఐ, మెడికల్ బిల్లులు ,సరెండర్ లీవ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వెంకన్న, మండల అధ్యక్షకార్యదర్శి లు పి రాములు ,టి వెంకన్న ,జై బా ,డి కోటేశ్వర్ రావు, యన్ రవి, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

# రాఘవరావు గారికి స్ఫూర్తి వాకర్స్ ఘన నివాళి

ఖమ్మం, నేటి శుభోదయ :
స్ఫూర్తి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాఘవరావుకి ఘనమైన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వాకర్స్ అధ్య క్షులు వై శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన రాఘవరావు సంతాప సభలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్, మాజీ కార్పొరేటర్ బుర్రి వెంకట్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజు మనం అత్యంత భారమైన హృదయంతో ఇక్కడ సమావేశమయ్యాం. సాహితీ విద్యాసంస్థల అధినేతగా, వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా విశేష సేవలం దించిన రాఘవరావుని స్మరించుకోవడం ఒకవైపు బాధగా ఉన్నా, వారి జీవితాన్ని గుర్తుచేసుకోవడం మన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. రాఘవరావు పదవులను అలంకరించిన వ్యక్తి మాత్రమే కాదు, తన మంచి మనసుతో, సేవా తత్వంతో, సాహిత్యాభిమానంతో ఎందరికో స్ఫూర్తినిచ్చిన మహోన్నత వ్యక్తి. ఆయనను కలిసిన ప్రతి ఒక్కరూ ఆయన ఆప్యాయతను, సరళతను, సహృదయతను ఎప్పటికీ మరచిపోలేరాని,ముఖ్యంగా వాకర్స్ గ్రౌండ్ అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. వాకర్స్ గ్రౌండ్‌ను కేవలం నడక కోసం ఉండే ప్రదేశంగా కాకుండా, పచ్చదనంతో కళకళలాడే ఆహ్లాదకరమైన వాతావరణంగా తీర్చిదిద్దాలనే సంకల్పం ఆయనకే సొంతం అని, ప్రకృతిని ప్రేమించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం, సమాజానికి



మేలు చేయడం ఆయన జీవితంలో విడదీయరాని భాగాలన్నారు. మనిషి వెళ్లిపోవచ్చు, కానీ చేసిన మంచి పనులు, మిగిల్చిన విలువలు శాశ్వతంగా జీవిస్తాయి. శ్రీ రాఘవరావు గారు కూడా అలాంటి చిరస్మరణీయ వ్యక్తే. వారికి మా హృదయపూర్వక నివాళులు.ఈ కార్యక్రమంలో కోదండరామిరెడ్డి, ఎం వెంకటేశ్వర్లు సిసి, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, దయానందరావు, ప్రభాకర్, రవి, కోటేశ్వరరావు, కామేశ్వరరావు, శ్రీనివాసరావు, సుదర్శన్ మేడ వెంకటే శ్వర్లు, కొల్లు హనుమంతరావు, పవన్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైరాలోని సాయిబాబా మందిరము నందు భక్తి పాటలు ఆడియో రిలీజ్

## ఆవిష్కరించిన కౌన్సిలర్ మాదినేని సునీత



వైరా నేటి శుభోదయ
వైరా లోని సాయి నగర్ లో వున్న స్థానిక సాయిబాబా మందిరం చెరుకుపల్లి భక్తి గీతాల రాగ సాగరంభక్తి పాటలను 12 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి కౌన్సిలర్ మాదినేని సునీతఆవిష్కరణ చేశారు గత 15 సంవత్సరాలుగా వివిధ రకాల భక్తి పాటలు భక్తి గీతాలు రసరింపజేసి భక్తులను ఆకట్టుకున్న చెరుకుమల్లి వెంకటేశ్వరరావు భక్తి గీతాలు ఆడియో మొదటి గీతాన్ని ఆవిష్కరించటం సంతోషదయాకమని ఆమె తెలిపారు. సాయిబాబా మంది రం లో ప్రతి ముఖ్య మైన మసాలలో ఆయన భక్తి పాటల తో రసరంజకంగా భక్తులను పరవ వింప చేశారుఅని అన్నారు మొదటి పాట ను యూ ట్యూబ్ లో ఉంచారని భక్తులు ఛానల్ ను ఫాలో అయి వారికి ఇంకా మరిన్ని భక్తి పాటలు పాడే అందురు సహకరించి ప్రోత్సాహం అందిచాలనిసునీత తెలిపారు.ఆడియో విడుదల చేసి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమం లో నూకల అన్నపూర్ణ. చెరుకుమల్లినిర్మల గాయకుడు చెరుకుపల్లి వెంకటేశ్వర్లు డాన్స్ మాస్టర్ పి. వి. నటరాజన్ మరియు డాన్స్ మాస్టర్ . మహేష్ కుమార్ .హేమ ప్రసాద్ మరియు భక్తి బృందం తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ గౌడ యువజన సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా పోలగోని రాజేష్ గౌడ్ నియామకం



నల్లగొండ, జూలై 31: తెలంగాణ గౌడ యువజన సంఘం (టీజీవైఎస్) నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా పోలగోని రాజేష్ గౌడ్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు గట్టు నరేష్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. గౌడ జాతి సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సంఘ బలోపేతం కోసం ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఈ బాధ్యతలను అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గట్టు నరేష్ గౌడ్ మాట్లాడుతూ, నల్లగొండ జిల్లాలో సంఘాన్ని మరింత బలోపేతం చేసి యువతను సంఘటితం చేయడంతో పాటు గౌడ కుల సమస్యల పరిష్కారం కోసం రాజేష్ గౌడ్ కృషి చేయాలని ఆకాంక్షించారు. సంఘ అభివృద్ధికి ఆయన సమర్థవంతంగా పనిచేస్తారనే విశ్వాసంతో ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పోలగోని రాజేష్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గౌడ సమాజ హక్కుల సాధన, సంక్షేమం, యువత ఐక్యత, సంఘ విస్తరణకు అంకితభావంతో పనిచేస్తానని, జిల్లాలో ప్రతి మండలంలో సంఘాన్ని బలోపేతం చేస్తానని తెలిపారు.

## భారీ వర్షాలకు కూలిన ఇల్లు



### బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తాం--సర్పంచ్ భరోసా

నేటి శుభోదయ ప్రతినిధి నిజామాబాద్ రూరల్ ధర్పల్లి జులై 31: ధర్పల్లి మండల పరిధిలోని మరియా తండా పంచాయతీ దమ్మన్నపేట తండాలో కురిసిన భారీ వర్షాలకు కేతావత్ ఏనా అనే వ్యక్తికి చెందిన ఇల్లు ధ్వంసమై కూలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న పంచాయతీ సర్పంచ్ గుగ్లోత్ జ్యోతి గణేష్ శనివారం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఇల్లు కూలిపోయి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న బాధిత కుటుంబాన్ని ఆమె పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున వెంటనే తగిన పరిహారం అందేలా అధికారులతో మాట్లాడుతామని తెలపడమే కాకుం డా, రాబోయే రోజుల్లో పంచాయతీ పరిధిలో 'ఇందిరమ్మ ఇల్లు' వచ్చేలా ప్రత్యేకంగా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, విడీసీ (ఎఙజ) సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రజక వీధి ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలకు సొంత భవనాలను నిర్మించాలి



### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

ఖమ్మం, నేటి శుభోదయ : నగరంలోని 57వ డివిజన్ లో వికలాంగుల కాలనీ రజక వీధిలోని ప్రైమరీ పాఠశాలకు సొంత భవనం నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నదనీ, ఈ స్కూల్ చదువుతున్న 60 మంది విద్యార్థులు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న రమణగుట్టలో గల నాలుగు గదుల స్కూల్ లో ప్రస్తుతం విద్యాభ్యాసం చేస్తున్నారనీ,రజక వీధిలోని పాఠశాలకు నిధులు కేటాయించి స్కూల్ ప్రారంభం చేయాలని ఈ ప్రాంత వాసులు పలుమార్లు ప్రభుత్వ అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోతుందన్నారు. తక్షణమే రజక కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు సొంత భవనాలు కేటాయించాలని మరియు రమణగుట్ట స్కూల్ లో కేవలం నాలుగు గదులు మాత్రమే వున్నాయి అని ఇక్కడ దాదాపు 130నుంచి 140.మంది విద్యార్థులు చదువుతున్నారనీ, ఆ పాఠశాలలో లో వారికి సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. రజక వీధి ప్రభుత్వ పాఠశాలకు నిధులు కేటాయించి పాఠశాలలను సుంద్రీకరించాలని ఆయన డిమాండ్ చేశారు. 2016-17 సంవత్సరం నుండి రజక కాలనీలో అద్దె భవనశీలో నడిపిస్తున్నారనీ తక్షణమే ప్రభుత్వం స్పందించి రజక వీధి పాఠశాలకు సొంత భవనంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకీ, నాగ శేషు, పవన్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## వైరా సాయిబాబా మందిరంలో భక్తి పాటల ఆడియో రిలీజ్

- పాటలను ఆవిష్కరించిన కౌన్సిలర్ మాదినేని సునీత
- నేటి సమాజంలో ఆధ్యాత్మికత గీతాలు ఎంతో అవసరం- సునీత మాదినేని సునీత



వైరా నేటి శుభోదయ: వైరా5వ వార్డులో స్థానిక సాయి బాబా మందిరంలో శుక్రవారం చెరుకుపల్లి భక్తి గీతాలు రాగ సాగరం భక్తి పాటలను12 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాదినేని సునీత మాట్లా డుతూ నేటి సమాజంలో ఆధ్యాత్మికత పాటలు మనుషులకు మానసిక ఆనందాము తో పాటు, సన్మార్గాన్ని సూచిస్తాయని, భక్తులకు ఆనందదాయకమైన ఆలోచనలను పరిశ్రమ చేస్తాయని గత 15 సంవత్సరాలుగా వివిధ రకాల భక్తి పాటలు భక్తి గీతాలు ప్రసరింపజేసి భక్తులను ఆకట్టుకున్న చెరుకుమల్లి వెంకటేశ్వరరావు భక్తి గీతాల ఆడియో మొదటి గీతాన్ని ఆవిష్కరించటం సంతోషిదాయకమని ఆమె తెలిపారు. సాయిబాబా మందిరంలో ప్రతి ముఖ్యమైన మసాలాలో ఆయన భక్తి పాటలతో రసరంజకంగా భక్తులను పరవశింప చేశారని, మొదటి పాటను యూట్యూబ్లో ఉంచారని భక్తులు చానల్ ను ఫాలో అయి వారికి ఇంకా మరిన్ని భక్తి పాటలు పాడేందుకు, ప్రోత్సహించి సహకరించాలని ఆడియో విడుదల చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూకల అన్నపూర్ణ, చెరుకుమల్లి నిర్మల, గాయకుడు చెరుకుపల్లి వెంక టేశ్వర్లు,డాన్స్ మాస్టర్‌పీవీనటరాజన్, మహేష్‌కుమార్, హేమప్రసాద్, భక్తి బృందం, భక్తి పరులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలి

- జమలాపురం ఆలయానికి రెగ్యులర్ ఈవోను నియమించాలి
- నెల్లూరి కోటేశ్వరరావు





ఖమ్మం, ఎర్రుపాలెం, నేటి శుభోదయ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్దేశించిన గడువులోగా వంద శాతం పూర్తి చేయాలని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు పార్టీ శ్రేణులు, అధికారులకు సూచించారు. శుక్రవారం ఎర్రుపాలెం మండలంలో నిర్వహించిన 24 గంటల ఎస్ఐఆర్ ప్రవాస్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన రేవిడిచెర్లలో శక్తి కేంద్ర ఇన్‌చార్జులు, బీఎల్ఏలతో సమావేశమై బూత్ స్థాయి కార్యకలాపాలను సమీక్షించారు. అనంతరం మండలంలోని ఎనిమిది పోలింగ్ బూత్‌లను సందర్శించి ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి అర్హుడి పేరు జాబితాలో ఉండేలా పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. బూత్ స్థాయి నాయకులు సమన్వయంతో పనిచేసి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఎక్కడా నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం మండలంలో 90.6 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన పనులను రేపటికల్లా పూర్తి చేసి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని అధికారులతో నిర్వహించిన సమావేశంలో కోరారు. అనంతరం జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయ న ఆలయ అభివృద్ధిపై ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా గుర్తింపు పొందిన ఈ దేవాలయంలో పూర్తి స్థాయి పరిపాలన లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు. భక్తులకు మెరుగైన సేవలు అందించాలంటే వెంటనే రెగ్యులర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలయ అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కేటాయించి మౌలిక వసతులు మెరుగుపర్చాలని కోరారు. ఆలయ పవిత్రతను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న ఆయన, ఆలయ సంప్రదాయాలు, ఆగమశాస్త్ర నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి కార్యకలాపాలు జరగకుండా దేవాదాయ శాఖ పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ పరిసరాలు, మండలంలోని గ్రామాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న మద్యం బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భక్తుల ఆధ్యాత్మిక వాతావరణానికి భంగం కలిగించే చర్యలను ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. బీజేపీ సంస్థాగత బలోపేతానికి బూత్ కమిటీలు మరింత చురుకుగా పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు అనుమోలు సురేష్, జిల్లా ఎస్ఐఆర్ కన్వీనర్ శ్యామ్‌రావు, మండల ప్రభారి శ్యామ్ కిరణ్, సీనియర్ నాయకుడు నూతక్కి నరసింహారావుతో పాటు శక్తి కేంద్ర ఇన్‌చార్జులు, బీఎల్ఏలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవలో డీటీఓ కొండ కర్ణాకర్ సేవలు అభినందనీయం



### పెద్దపల్లిలో డీటీఓకు వీడ్కోలు సభలో టీజీఓఎస్ జిల్లా అధ్యక్షుడు తూము రవీందర్ పటేల్

మంథని/పెద్దపల్లి, జూలై 31, నేటి శుభోదయ: ప్రభుత్వ సేవలో నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహించి కొండ కర్ణాకర్ సహ ఉద్యోగులకు ఆద ర్శం గా నిలిచారని టీజీఓఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, జిల్లా వ్యవసాయ అధికారి (డీఏఓ) తూము రవీందర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ఖజానా శాఖ సహాయ సంచాలకులు (డీటీఓ) మరియు టీజీఓఎస్ ట్రెజరర్ కొండ కర్ణాకర్ పదవీ విరమణ పొందిన సందర్భంగా టీజీఓఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన తూము రవీందర్ మాట్లాడుతూ.. కొండ కర్ణాకర్ తన సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో శేష జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తూము రవీందర్ తో పాటు అధికారులు కొండ కర్ణా కర్‌ను శాలు వాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీఓ సాజిద్ అలీ, డీఏఓ రవీం ద్రనాథ్, డాక్టర్ జి. సురేష్, డాక్టర్ టి. మల్లేష్‌లతో పాటు ఖజా నా శాఖ అధికారులు, టీజీఓఎస్ నాయకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని డీటీఓ కొండ కర్ణాకర్‌కు వీడ్కోలు పలికారు.

## అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి



షాబాద్ జులై 17 నేటి శుభోదాయ అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ అధ్యక్షతన మండల స్థాయి సమీక్ష మరియు సామర్థ్య శిక్షణ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ... అధికారులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించాలని అన్నారు. విద్యుత్, విద్య, వైద్యం, వ్యవసాయం, పంచాయతీరాజ్,ఇందిరమ్మ ఇళ్ల తదితర శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహిం చారు. కార్యక్రమంలో ఎంపీడీవో అపర్ణ, డీఎల్పీవో సతీష్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ హారిక, ఎంపీవో నాసరయ్య వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మియాపూర్ డివిజన్ పలు ప్రాంతాల్లో సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన యలమంచి ఉదయ్ కిరణ్..



మియాపూర్ నేటి శుభోదయ .. ఆగస్టు 3లోపు ప్రతి అర్హ ఓటరు ఎన్యుమరేషన్ ఫార్మ్‌ను సమర్పించి ఓటు హక్కును పరిరక్షించుకోవాలిఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో ప్రతి అర్హ ఓటరు తప్పనిసరిగా పాల్గొని తమ ఓటు హక్కును భద్రపరచుకోవాలి" అని మియాపూర్ కాంగ్రెస్ యువనాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం రోజు మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్, స్టాలిన్ నగర్, డీకే ఎన్‌క్లేవ్, సాయిరామ్ నగర్ కాలనీ ప్రాంతాల్లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని యలమంచి ఉదయ్ కిరణ్ విస్తృతంగా పరిశీలించారు. తెలంగాణ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) కార్యక్రమంలో భాగంగా వివిధ బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ వో లు) నిర్వహిస్తున్న ఓటర్ల నమోదు, వివరాల ధృవీకరణ, సవరణ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి, కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. నమోదు ప్రక్రియ వేగవంతంగా, పారదర్శకంగా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగేందుకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఓటరు తమ పేరు ఓటర్ల జాబితాలో సక్రమంగా నమోదైందో లేదో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని, అవసరమైతే వెంటనే సవరణలు చేయించుకోవాలని సూచించారు. అలాగే అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో నమోదు అయ్యేలా కుటుంబ సభ్యులు, యువత, స్థానిక ప్రజలు చొరవ చూపాలని కోరారు. సర్ నమోదు మరియు ధృవీకరణకు ఆగస్టు 3, 2026 చివరి తేదీ అని గుర్తు చేస్తూ, ప్రతి అర్హ ఓటరు ఆగస్టు 3లోపు ఎన్యుమరేషన్ ఫార్మ్‌ను తప్పనిసరిగా సమర్పించి, తన ప్రజాస్వామ్య హక్కును పరిరక్షించుకోవాలని యలమంచి ఉదయ్ కిరణ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌వోలు, బిఎల్‌ఏలు, రత్నాచారి, సతీష్, రామ్, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొని సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తమ సహకారాన్ని అందించారు.

## వరద నీరు ప్రయాణికులు జాగ్రత్త వహించాలని గ్రామస్తుల విజ్ఞప్తి

నేటిశుభోదయప్రతినిధి,నిజామాబాద్‌రూరల్ ధర్పల్లిజులై 31: నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా స్థానిక వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మండలంలోని కొండూరు గ్రామం సమీపంలో ఉన్న 'ఒర్రె గడ్డ' బ్రిడ్జి పైనుంచి వర్షపు నీరు వేగంగా ప్రవహిస్తోంది. నీటి ప్రవాహ వేగం ప్రస్తుతం కాస్త తక్కువగానే ఉన్నప్పటికీ, రహదారిపై ప్రయాణించే ప్రయాణికులు మరియు వాహనదారులు తీవ్ర అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులు కోరుతున్నారు. నిర్లక్ష్యంగా, వేగంగా వెళ్లేందుకు ప్రయత్నించవద్దని, వాహనాలను నెమ్మదిగా నడుపుతూ సురక్షితంగా ప్రయాణించాలని హెచ్చరిస్తున్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా అందరూ జాగ్రత్త వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు ఈ ఒర్రె బిడ్జి దాదాపు నలభై సంవత్సరాల క్రితం నిర్మించారని అందుకే భూమికి అనుకుని ఉండటం వలన ప్రతి వర్ష కాలం ఇదే పరిస్థితి జరుగుతుంది ఇలా నీరు పారడం వలన సిరికొండ మండలం లోని అన్ని గ్రామాలకు నిజామాబాద్ జిల్లా కేంద్రానికి రాకపోకలు నిలిచిపోతున్నాయి ఇక్కడ బిడ్జి నిర్మాణం చేపడితే అందరికి సౌకర్యావంతంగా ఉంటుంది అని ప్రజలు కోతున్నారు.

# ప్రాణాలు తోడేస్తున్న నిర్లక్ష్యం పాలకులకు పట్టింపు లేదా?

- గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనుగొనడంలో ప్రజాప్రతినిదులు, ప్రభుత్వ యంత్రాంగం ఘోర వైఫల్యం..
- శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ధ్వజం..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పాలకుల నిర్లక్ష్యానికి, అధికారుల అలసత్వానికి అమాయక ప్రాణాలు బలవుతున్నాయని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి,అల్లఉద్దీన్ పటేల్, మిద్దెల మల్లా రెడ్డి, పొట్ట నరేందర్ యదవ్,విజయ్ కుమార్ రెడ్డి, సంగా రెడ్డి,జనార్ధన్ గౌడ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కొండా పూర్ డివిజన్ పరిధిలోని ప్రేమనగర్ రైల్వే అండర్‌పాస్ వద్ద ఉన్న ప్రమాదకరమైన నాలాలో పడి గల్లంతైన వృద్ధుడు బాలయ్య (70) ఆచూకీ ఇంతవరకు లభించకపోవడం ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనమని వారు విమర్శించారు. పాలకుల నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు. నిద్రమత్తులో అధికారు లు, ప్రజాప్రతినిధులు గాలిలో ప్రాణాలు ..నియోజకవర్గంలో ప్రతి వర్షాకాలం ప్రజలకు ప్రాణసంకటంగా మారుతోందని, మ్యాన్‌హోళ్లు, తెరిచి ఉన్న నాలాల వద్ద కనీస రక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి ఘోరాలు జరుగుతున్నాయన్నారు. గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగి, రక్షణ లేక ఒక్కొక్కరుగా ప్రాణాలు కోల్పోయిన విషాదాలు కళ్లముందే ఉన్నప్పటికీ.. స్థానిక ప్రజాప్రతి నిధులకు,అధికారులకు కనీసం చీమ కుట్టినట్లయినా లేదు. గతం నుంచి గుణపాఠం నేర్చుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, ఆ దిశగా కనీస ప్రయత్నం చేయడం లేదని వారు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రకటనలే తప్ప పనులు లేవు.. అంతా తూతూ మంత్రమే అని బాలయ్య గల్లంతైన తర్వాత అధికారులు, ప్రజాప్రతినిధులు, ఘటనా స్థలానికి వచ్చి.. జీహెచ్ఎంసీ, పోలీసు, ఎన్డీఆర్ఎఫ్, హైడ్రా తదితర శాఖల అధికారులతో కలిసి గాలింపు చర్యలు ముమ్మరం చేశామని చెబుతున్న మాటలు కేవలం తూతూ మంత్రంగా మిగిలిపోతున్నాయని వారు ఎద్దేవా చేశారు. ఇంత ప్రభుత్వ యంత్రాంగం ఉండి, ఆధునిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నా.. గల్లంతైన ఒక మనిషి ఆచూ కీని 4 రోజులుగా కనుగొనలేని దయనీయ స్థితిలో ప్రభుత్వం, అధికారులు, ఎమ్మెల్యే ఉండటం సిగ్గుచేటన్నారు. ఎప్పుడూ ప్రమాదాలు జరిగిన వెంటనే నాలాల వెంట రెయిలింగ్ ఏర్పాటు చేస్తామని, భద్రతా చర్యలు తీసుకుంటామని ప్రగల్భాలు పలికే ప్రజాప్రతినిధులు.. ఆచరణలో మాత్రం చేతులెత్తేస్తున్నారని దుయ్యబట్టారు. కేవలం ప్రాణాలు పోయినప్పుడు మొక్కుబడిగా పరామర్శించి, ఫొటోలకు ఫోజులిచ్చి వెళ్లే సంస్కృతికి ప్రజాప్రతినిధులు, స్వస్తి పలకాలని హితవు పలికారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు నిద్రమత్తు వీడి తక్షణమే బాలయ్య ఆచూకీ కనుగొనాలని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో నాలాలు, మ్యాన్‌హోళ్ల వల్ల ఇలాంటి ప్రాణనష్టం జరగకుండా తక్షణమే కట్టుదిట్టమైన శాశ్వత చర్యలు చేపట్టా లని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.డీ. సలీం, శ్రీనివాస్ రెడ్డి,రాములు,చారి, చందర్ రావు, శభన,అంజి యాదవ్,అనంత రెడ్డి,రాజశేఖర్,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరానీ చాయ్ యువ టీ టైమ్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





రాజేంద్ర నగర్,జూలై 31(నేటి శుభోదయ): శంషాబాద్ జోన్ జీహెచ్ఎంసీ పరిధిలో చిన్న గండు నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇరానీ చాయ్ యువ టీ టైమ్ సెంటర్ను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..ఉదయం నిద్రలేవగానే చాలామందికి ముందుగా గుర్తుకొచ్చేది వేడివేడి చాయ్ లేదా కాఫీయేనని అన్నారు. అలాంటి నాణ్యమైన టీ సెంటర్లు ప్రజలకు మంచి సేవలందించడంతో పాటు యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తాయని పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురు చూడకుండా యువత స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. స్వయం ఉపాధి ద్వారా వ్యక్తిగతంగా బలోపేతం కావడమే కాకుండా,మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇటువంటి చిన్న వ్యాపారాలే కుటుంబాల అభివృద్ధికి, దేశ ఆర్థిక పురోగతికి బలమైన పునాదిగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ గుప్తా,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,సిద్ధేశ్వర్,మేకల వెంకటేష్,మహేందర్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,శ్రీధర్,కర్ణాకర్ గౌడ్,బొబ్బిలి శేఖర్ ముదిరాజ్,ప్రభాకర్,జంగయ్య,సుభాష్ రెడ్డి,శ్రీనివాస్,సురేష్,రాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సీఐ బద్యనాథ్ చౌహాన్ జన్మదిన వేడుకలు



నేటిశుభోదయ: ఆమనగల్: రంగారెడ్డి జిల్లా ఆమన్గల్ మండల కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ బద్యనాథ్ చౌహాన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి, తలకొండపల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు కటికల శేఖర్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్,మున్సిపల్ కౌన్సిలర్లు ఆంజనేయులు, జగన్, రమేష్, విక్రమ్, శ్రీశైలం పాల్గొన్నారు. అలాగే ఉప సర్పంచ్ కోటేశ్వర్, కల్వకుర్తి తాలూకా గౌడ్ సంఘ కన్వీనర్ అశోక్ గౌడ్, శేఖర్, వినోద్ తదితర నాయకులు పాల్గొని సీఐకి శుభాకాంక్షలు అందించారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలు చిరస్మరణీయం : బీఆర్ఎస్ నాయకులు

### షాద్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళులు



నేటిశుభోదయ: జూలై 31,
బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ షాద్ నగర్ పట్టణం శ్రీనగర్ కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, పెద్ది సుదర్శన్ రెడ్డి పార్టీ అభివృద్ధికి, ప్రజాసేవకు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నటరాజన్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, కౌన్సిలర్లు వసంత శ్రీనివాస్, శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్, గౌస్ జానీ, గోపాల్, ఎస్సీ శివ, సర్పంచ్ గీత వీరేశం, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, యుగంధర్, జూపల్లి శంకర్, కానుగు అంతయ్య, నంద కిషోర్, చిన్న యాదగిరి, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, లంకాల రాఘవేందర్ రెడ్డి, మల్లేష్, భువనేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వాలు..

- ప్రభుత్వం ప్రకటించిన పథకాల అమలు కోసం ఎంసిపిఐ(యు) పోరాటాలు..
- ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి..









శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. శుక్ర వారంరోజు మియాపూర్, ముజాఫర్ అహ్మద్ నగర్ లో జరిగిన ఎంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ స్థాయి పార్టీ సభ్యుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హైటెక్ హంగులతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన హైదరాబాద్ మహానగరంలో మధ్యతరగతి కాలనీల్లో, పేద ప్రజల మురికివాడల్లో కూడా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. వర్షాకాలం వస్తే హైదరాబాదు సముద్రమయం కావడం, ట్రాఫిక్ సమస్య, దీర్ఘకాలిక ఇంటి పట్టాల సమస్య, ఇంటి నెంబర్ల సమస్య, ఇళ్ల స్థలాల సమస్య, మౌలిక వసతుల కొరత వంటి సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. ప్రజలను నిలదీసే ఉద్యమాలు లేకనే సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు, తక్షణ ప్రజా పథకాల అమలు కోసం, స్థానిక సమస్యలు, ప్రజల ఆరోగ్యంపై భవిష్యత్తులో ఎంసిపిఐ(యు) ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుందని, వాటిలో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు భాగ స్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. దేశానికి విఘాతం కల్పిస్తున్న బిజెపి పాలన దేశ సమైక్యతకు, సమగ్రతకు విఘా తంగా బిజెపి పాలన ఉందని ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు ఎన్.చంద్రశేఖర్ ఆరోపించారు. దేశంలో ప్రజల సొమ్మును ఆదాని, అంబానీలకు కూడబెట్టడమే బిజెపి పాలన అని, లక్షల కోట్ల అప్పులు పెట్టి పేదరికాన్ని పెంచుతు న్నారని అన్నారు. మతోన్మాద, మనువాద విధానాలతో ప్రజల ఆలోచనను మారుస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఎంసిపిఐ(యు) తగిన కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఎంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శివర్గ సభ్యులు పల్లె మురళి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్, కుంభం సుకన్య, వి. తుకారాం నాయక్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, జి. మల్లేష్, అంగడి పుష్ప, పి.భాగ్యమ్మ, కర్ర దానయ్య, ఇస్లావత్ దశరథ్ నాయక్,యార్లగడ్డ రాంబాబు, బి.కె.నారాయణ, జి.శివాని, బి.విమల, డి.రంగస్వామి, జి.లలిత, బి.యాదగిరి, ఎస్.రాజు, పి.శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుల్లో రాణించాలి

- హాస్టల్ వార్డెన్ ప్రశాంత్ సేవలు విద్యార్థులకు స్ఫూర్తి.
- మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం





ఏన్కూర్, నేటి శుభోదయ:
విద్యార్థులు చదువుల్లో రాణించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చిరాం నాయక్ అన్నారు. స్థానిక బీసీ హాస్టల్లో ఉన్న 60 మంది విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు, కప్పు వివిధ రకాల వస్తువులను ఆయన చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... విద్యార్థులు చదువుతోపాటు ఆటపా టల్లోనూ ముందుండాలని ఆయన కోరారు. హాస్టల్లో చదివి ఎంతోమంది విద్యార్థులు ఉన్న స్థాయికి ఎదిగారని ఆయన అన్నారు. విద్యార్థుల సమస్యలు ఆయన అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఫ్యాన్లు లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. వెంటనే స్పందించిన ఏన్కూర్ మాజీ ఎంపీటీసీ మేడా ధర్మారావు విద్యార్థులకు కావాల్సిన ఎనిమిది ఫ్యాన్లను అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ హాస్టల్ వార్డెన్ ప్రశాంత్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి తంబళ్ల సామేలు, శాంతారావు, భాగ్యరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్ పల్లి గ్రామంలో ఘనంగా వనమహోత్సవం



నేటి శుభోదయ మిడ్జిల్, జూలై 31,
మిడ్జిల్ మండలం బోయిన్పల్లి గ్రామంలో పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా గ్రామంలో శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఎంపీడీవో లక్ష్మణ్ రాథోడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. మొక్కలు నాటి వాటిని పెంచితేనే భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించగలమన్నారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు.

### గోదావరి వరదలు: అశోక్‌నగర్ వాసులు అప్రమత్తంగా ఉండాలి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూలై 31,( నేటి శుభోదయ),భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరిగి 50 అడుగులకు చేరడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద ఉధృతి కొనసాగుతున్న నేపథ్యంలో బ్యాక్‌వాటర్ అశోక్‌నగర్ కాలనీలోకి, ఇళ్లలోకి ప్రవేశించినట్లయితే కాలనీవాసులు వెంటనే సమాచారం అందించాలని 11వ వార్డు సభ్యురాలు భూక్యా సుశీల కోరారు. సమాచారం అందిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, సర్పంచ్ కృష్ణదొర సహకారంతో అధికారులతో సమన్వయం చేసి బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేస్తామని ఆమె తెలిపారు. సహాయం కోసం కాలనీవాసులు 9912680403, 9676744585 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## వరద ముప్పు రహదారులపై కలెక్టర్ అంకిత్ క్షేత్రస్థాయి పరిశీలన





- సారపాక--రెడ్డిపాలెం, తూర్పాక--దుమ్ముగూడెం మార్గాల తనిఖీ.
- అవసరమైతే రహదారులు మూసివేసి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశం

భద్రాద్రి కొత్తగూడెంజిల్లా ప్రతినిధి,జూలై31,( నేటి శుభోదయ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా గోదావరి వరద ఉధృతి కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం సాయంత్రం సారపాక-రెడ్డిపాలెం, తూర్పా క-దుమ్ముగూడెం ప్రధాన రహదారులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సారపాక--రెడ్డిపాలెం ప్రధాన రహదా రిని పరిశీలించిన కలెక్టర్, గోదావరి నీటిమట్టం మరింత పెరిగితే వరద నీరు రహదారిపైకి చేరి రాకపోకలకు అంతరాయం కలిగే అవకాశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అవసరమైతే వెంటనే బ్యారికేడ్లు ఏర్పాటు చేసి రహదారిపై వాహనాలు, ప్రజల రాకపోకలను పూ ర్తిగా నిలిపివేయాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనంతరం తూర్పాక--దుమ్ముగూడెం ప్రధాన రహదారిని పరిశీలించిన కలెక్టర్, ఇప్పటికే వరద నీరు రహదారిపైకి చేరడంతో రాకపోకలను నిలిపివేసి మార్గాన్ని మూసివేసినట్లు అధికారుల నుంచి సమాచారం పొందారు. రహదారి వద్ద ఏర్పాటు చేసిన బ్యారికేడ్ల వద్ద నిరంతరం పోలీసు బందోబస్తు కొనసాగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలు వరద నీటిలో ప్రయా ణించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికా రులు నిరంతరం అప్రమత్తంగా ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, అవసరమైన చర్యలను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని, ప్రజల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు.

## అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డును ఇవ్వాలి

- టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు సిలివేరు యాదగిరి పల్నాటి జగన్



ఇబ్రహీంపట్నం జూలై 31 నేటి శుభోదయం
శుక్రవారం తుర్కయంజాల్లో నిర్వహించిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ,సమావేశంలో పాల్గోన్న జర్నలిస్టులు. తుర్కయంజాల్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కొరకు నిత్యం పోరాటం చేస్తున్న ఏకైక సంఘంతెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మాత్రమేనని ఇబ్రహీంపట్నం నియోజకవర్గంఅధ్యక్షులు సిలివేరు యాదగిరి, కార్యదర్శి పల్లాటి జగన్లు అన్నారు. తుర్కయంజాల్లోని జర్నలిస్ట్ కా లనీలో శుక్రవారం నిర్వహించిన నియోజక వర్గస్థాయి సమావే శంలో వారు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి జర్నలిస్ట్కు ప్రభుత్వంవెంటనే అక్రిడేషన్ కార్డును, హెల్త్ కార్డును మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో మొదటి విడత కార్డుల జారీ ప్రక్రియ పూర్తి అయినప్పటికి, చిన్న, చిన్నకారణాలతో పలువురి కార్డులను జారీ చేయకుండా అధికారులు కాలయాపనచేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫ్యూచర్ సిటిలో,ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలాన్నికేటాయించాలని, దీనిపై ఇప్పటికే సంఘం తరుపున జిల్లా అధ్యక్షులు గణేష్,కార్యదర్శి సైదులు ఆధ్వర్యంలో, జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్నారాయణ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసిన విషయాన్ని గుర్తుచేశారు. వినోభానగర్, సీతారం పేట్లోని జర్నలిస్టులకు పట్టాలను పంపిణి చేయాలని,కాలనీలోనెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. స్థలం ఉన్నజర్నలిస్టుకు ఇంటి నిర్మాణానికై ఇందిరమ్మ పథకంలో భాగంగా రూ.5 లక్షలనుమంజూరు చేయాలని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో జర్నలిస్టులు, ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి, వీటి పరిష్కారం కొరకు సంఘటితంగా కృషి చేయాలని నిర్ణయించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు దుబ్బాక యాదయ్య మాట్లాడుతూ సంఘం బలోపేతానికి అందరం కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు. సూర్య దిన పత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టులపై ప్రెస్ అకాడమీ కక్షపూరితంగా వ్యవహరిస్తుందని, ప్రభుత్వం జోక్యం చేసుకుని వెంటనే అక్రిడేషన్లను జారీచేయాలని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు బోడ మణి కుమార్ మాట్లాడుతూ ఏ జర్నలిస్టుకు ఆపద వచ్చిన ఎల్లప్పుడు అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి సంఘం తరుపున కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా కమిటి సభ్యులు పంది క్రాంతి కుమార్, వెంకటేష్, అంజి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు జబ్బారు కుమార్, పంది శ్రీనివాస్, గుండెమోని శివ, సహాయ కార్యదర్శి ఎర్ర లింగం, నలపరాజు సైదులు, కోశాధికారి అలంపల్లి రవీందర్, ప్రచార కార్యదర్శి కందుకూరి నాగేష్, కమిటి సభ్యులు జోగు ఆంజనేయులు, కుంటుర గిరి కాంత్,తులసి దేవరాజ్, కంబాలపల్లి బాల్రాజ్, నల్లోల రవీందర్, మట్టా రమేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, నల్లవెల్లి కార్తీక్, గండికోట కృష్ణ, భీంపాక మల్లేష్, మల్లెల ఉపేందర్, పాల్గోన్నారు.

# పేదల ప్రజల కోసం

- ఎంతదూరమైనా వెళ్లేందుకు సిద్ధం,
- ప్రజలను ఇబ్బందిపెట్టే అధికారులను ఉపేక్షించేదిలేదు.
- పతి 45రోజులకు పథకాల అమలుపై సమీక్ష జరగాలి.
- నిధుల సమస్య తలెత్తకుండా చూసే బాధ్యత నాది.
- ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కరమయ్యేలా కృషి చేయాలి
- ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి.
- యాచారం, అబ్దుల్లాపూర్ మెట్ మండలాల్లో వరుస సమీక్షలు.
- అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో సాగాలని నిర్దేశం.



ఇబ్రహీంపట్నం జూలై 31 నేటి శుభోదయ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల అమలుతీరు, అభివృద్ధి కార్యక్రమాలపై ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి గారు వరుస సమీక్షలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం అబ్దుల్లాపూర్ మెట్ మండలానికి చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులతో ఆయన సమీక్ష నిర్వహించారు. మధ్యాహ్నం యాచారం మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే.మండలానికి చెందిన వివిధశాఖల అధికారులు, సర్పంచ్ లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, క్షేత్రస్థాయిలో అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ లు తన దృష్టికి తీసుకువచ్చిన పలుసమస్యలపై ఆరాతీసిన మల్ రెడ్డి రంగారెడ్డి.సంబంధిత అధికారులతో చర్చించారు. సమస్యలు లేని గ్రామాల నిర్మాణానికి చేపట్టాల్సిన కార్యాచరణ గురించి ఒక్కో శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. భూసమస్యలు, ఆక్రమణలు, అక్రమంగా అనుమతుల విషయంలో పలుసూచనలు చేశారు. అధికారులెవరికీ తలొగ్గవద్దని చెప్పిన ఎమ్మెల్యే... దోపిడి, కబ్జాలను సహించే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు. ఊళ్లో పుట్టి పెరిగిన తనకు పేదల సమస్యలన్నీతెలుసునన్న మల్ రెడ్డి రంగారెడ్డి.వారి కోసమే నిరంతరం తౌర్రూర్ లో అందరికీ అందుబాటులో ఉంటున్నట్లు చెప్పారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రోజూ వేలాది మంది తన వద్దకు వస్తుంటారన్న ఆయన.క్షేత్రస్థాయిలోనే అధికారులు సమస్యలకు పరిష్కారం చూపితే వారికి అక్కడి వరకు వచ్చే పని ఉండదని చెప్పారు. ప్రభుత్వ పథకాల అమ లుతీరుపై ప్రతీ 45రోజులకోసారి సమీక్ష చేయాల్సి ఉంటుందన్న ఎమ్మెల్యే.సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఆ బాధ్యత అధికార యంత్రాంగంపైనే ఉంటుందని చెప్పారు.ప్రజలను ఇబ్బందిపెట్టే అధికారులు ఎవరైనా సహించే ప్రసక్తేలేదని హెచ్చరించిన మల్ రెడ్డి.ఇటీవల యాచారం మండలంలో ఓ అధికారి తీరును ప్రస్తావించారు.యాచారం మండలంలో భూసేకరణతో నష్టపోయిన రైతులందరికీ న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి హామీ ఇచ్చారు. పరిహారం పెంపు విషయంపై ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా చర్చించినట్లు చెప్పారు. రైతులను అడ్డం పెట్టుకుని గతంలో డబ్బులు వసూలు చేసిన వారందరినీ బయటికి తీయ కతప్పదని హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా పనిచేస్తున్నామన్న మల్ రెడ్డి రంగారెడ్డి.



ఇందుకు ప్రతి అధికారి సహకరించాలని చెప్పారు. అభివృద్ధికి నిధుల గురించి ఆందోళన అవసరంలేదని.కావాల్సిన నిధులను తెచ్చే బాధ్యతన తనదని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం చెరువు సుందరీకరణ, ఆస్పత్రి నిర్మాణం, రోడ్లకు 338కోట్ల రూపాయలు మంజూరు చేయించిన అంశాలను ఉదాహరించారు.అభివృద్ధి చేయలేని వారు మాటలు మస్తుగా మాట్లాడుతుంటారని, పదేళ్లలో పనులు ఎందుకు చేయలేకపోయారో ప్రశ్నించాలని మల్ రెడ్డి రంగారెడ్డి సూచించారు. పలువురు సర్పంచులు లేవనెత్తిన అంశాలకు సమాధానమిచ్చిన ఎమ్మెల్యే.ప్రతీగ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తాను చేస్తున్న కృషిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి కన్నుమూత.. బీఆర్ఎస్ పార్టీలో తీవ్ర విషాదం

వరంగల్ నేటి శుభోదయ : నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కన్ను మూశారు. సరిగ్గా 12 గంటల 51 నిమిషాలకు నర్సంపేట మాజీఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి చెందినట్లు డాక్టర్లు ప్రకటించారు. గత ఆదివారం నుండి పెద్ది సుదర్శన్ రెడ్డి చావు బతుకుల కొట్టుమిట్టాడుతూ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి నాడీవ్యవస్థ పూర్తిగా పనిచేయకపోవడంతో విఫలయత్నాలు చేసిన వైద్యులు చివరకు పెద్ది సుదర్శన్ రెడ్డి మరణించినట్టు వెల్లడించారు.గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో అర్ధరాత్రి 12:50 గంటల సమయంలో మరణించినట్లు వైద్యులు అధికారికంగా ప్రకటించారు. ఆయన ఆకస్మిక మరణంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో, నర్సంపేట నియోజకవర్గంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ నెల 26వ తేదీన (ఆదివారం) ఉదయం హనుమకొండలోని తన నివాసంలో ఉన్న సమయంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి హఠాత్తుగా తీవ్రమైన గుండెపోటు (కార్డియాక్ అరెస్ట్)కు గురయ్యారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను హనుమకొండలోని స్థానిక రోహిణి ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు గంటసేపు తీవ్రంగా శ్రమించి, తొమ్మిదిసార్లు సీపీఆర్ (సిపిఆర్ ) చేసి ఆయన గుండె స్పందనను పునరుద్ధరించారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్షేత్రస్థాయి నుంచి క్రియాశీలకంగా పనిచేసి, నర్సంపేట నియోజకవర్గ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి. భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీలో ముఖ్య నాయకుడిగా ఉన్న ఆయన జీవిత విశేషాలు, రాజకీయ ప్రస్థానం సాధించిన విజయాల సమగ్ర సమాచారం ఇది.

## బాల్యం - జీవితం

తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి 1974 ఆగస్టు 6న వరంగల్ గ్రామీణ జిల్లా (అప్పటి) నల్లబెల్లిలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు రాజిరెడ్డి, అమృతమ్మ. వ్యవసాయ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన పెద్ది.. 1991లో వరంగల్‌లోని మహబూబియా పంజాథన్ కాలేజీ నుంచి ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. అనంతరం స్వప్నతో వివాహం జరగగా, వారికి కుమారుడు నిధర్షన్ రెడ్డి, కుమార్తె ధర్మిష్ఠ రెడ్డి ఉన్నారు.

## రాజకీయ ప్రస్థానం



యూత్ కాంగ్రెస్ ద్వారా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన సుదర్శన్ రెడ్డి 2001లో పార్టీ ఆవిర్భావ సమయంలోనే తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరారు. నల్లబెల్లి మండలం నుంచి జెడ్పీటీసీగా గెలిచి జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా, రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడిగా సేవలందించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తూ వరంగల్ కేంద్రంగా జరిగిన సభలు, మహాగర్జన సభల్లో చురుకుగా పాల్గొన్నారు. కేసీఆర్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా ఉన్నారు. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా అకుంఠిత దీక్షతో విజయవంతంగా నిర్వహించేవారు.

## తొలిసారి ఎమ్మెల్యేగా

2014 అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి నర్సంపేట నుంచి టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసినా విజయం సాధించలేకపోయారు. 2018లో రెండో ప్రయత్నంలో ఘన



విజయం సాధించి నర్సంపేట ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2018 నుంచి 2023 వరకు తెలంగాణ పౌర సరఫరాల సంస్థ చైర్మన్‌గా, శాసనసభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పిఏసి) సభ్యుడిగానూ బాధ్యతలు నిర్వహించారు. నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ రోడ్లు, తాగునీరు, వ్యవసాయ సమస్యలు, కరోనా కాలంలో సహాయక చర్యలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజా సేవలో చురుకైన నాయకుడిగా పార్టీ శ్రేణుల్లో, సాధారణ ప్రజల్లో మంచి గుర్తింపు సంపాదించుకున్నారు.

## పలువురు నేతల శ్రద్ధాంజలి

వివిధ రాజకీయ పార్టీల నేతలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, నర్సంపేట నియోజకవర్గ ప్రజలు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన భౌతికకాయాన్ని అభిమానులు, పార్టీ శ్రేణుల సందర్శనార్థం మొదట హైదరాబాద్‌లోని నివాసానికి, అనంతరం ఆయన స్వగ్రామమైన నల్లబెల్లికి తరలించనున్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన స్వగ్రామంలో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

ఏన్కూర్, నేటి శుభోదయ: ఏన్కూరు పోలీసులు అంతర్రాష్ట్ర గృహచోరీ ముఠాను ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. 2025 జూన్ 18న నమోదైన గృహచోరీ కేసును శాస్త్రీయ ఆధారాలు, సాంకేతిక సమాచారంతో దర్యాప్తు చేసిన పోలీసులు జల్లేపల్లి వెంకటేశ్వరరావు అలియాస్ వెంకీ, గాదె నాగరాజును అదుపులోకి తీసుకుని విచారించగా కేసుకు సంబంధించిన కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి.పోలీసుల దర్యాప్తులో గాదె నాగరాజు తన బాబాయితో ఉన్న ఆస్తి వివాదం నేపథ్యంలో అతని ఇంటిలో చోరీ చేయించేందుకు అంతర్రాష్ట్ర నేరస్థులను ఆశ్రయించినట్లు తేలింది. నిందితులు పలుమార్లు లక్ష్య ఇంటి వద్ద రెక్కీ నిర్వహించినప్పటికీ అక్కడ చోరీ చేయడం సాధ్యపడకపోవడంతో సమీపంలో తాళం వేసి ఉన్న మరో ఇంటిని లక్ష్యంగా ఎంచుకుని రూ.1.10 లక్షల నగదు, బంగారం, వెండి ఆభరణాలను అపహరించినట్లు పోలీసులు గుర్తించారు.దర్యాప్తులో నిందితులు



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పలు గృహచోరీ కేసుల్లో ప్రమేయం ఉన్న సంఘటిత నేర ముఠాకు చెందిన వారని నిర్ధారణ కావడంతో ఈ కేసులో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్-111 (ఆర్గనైజ్డ్ క్రైమ్)ను కూడా చేర్చినట్లు పోలీసులు తెలిపారు. కేసులో మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉండగా, వారి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి.ఈ సందర్భంగా ఏన్కూరు ఎస్ఐ ఎన్. సంధ్య మా ట్లాడుతూ...ప్రజలు ఇళ్లకు తాళం వేసి బయటకు వెళ్లే సమయంలో తప్పనిసరిగా పొరుగువారికి సమాచారం ఇవ్వాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, విలువైన వస్తువులను సురక్షితంగా భద్రపరుచుకోవాలని సూచించారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే డయల్-100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.కేసు ఛేదనలో విశేష కృషి చేసిన హెడ్ కానిస్టేబుల్ నాగేంద్రబాబు, కానిస్టేబుళ్లు రవి, శంకర్, వినయ్‌లను ఎస్ఐ ఎన్. సంధ్య అభినందించారు. నేర నియంత్రణలో ప్రజల సహకారం కూడా కీలకమని ఆమె పేర్కొన్నారు.

## గూడూరు గ్రామంలో ఐమాక్స్ లైటింగ్‌ని ప్రారంభోత్సవం చేసిన కొత్తూరు మాజీ ఎంపీపీ





- కొత్తూరు మాజీ ఎంపీపీ మధుసుధన్ రెడ్డి
- సొంత నిధులతో ఐమాక్స్ లైటింగ్
- గూడూరులో ఏర్పాటు చేసిన,
- కొత్తూరు మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి,
- ప్రజల భద్రతకు మెరుగైన లైటింగ్ వ్యవస్థ కీలకం,

షాద్‌నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి,జులై 31: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని గూడూరు గ్రామంలో హనుమాన్ టెంపుల్ వద్ద మెరుగైన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం అత్యంత అవసరమని మాజీ ఎంపిపి మధు సుధన్ రెడ్డి స్పష్టం చేశారు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని రాత్రివేళ రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రధాన రహదారులున కాలినడకన వెళ్లే ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో ఐమాక్స్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని వారు సూచించారు. ఐమాక్స్ లైటింగ్ వల్ల గూడూరు గ్రామం మరింత అందం చేకూరడమే కాకుండా రాత్రి సమయంలో ప్రజలకు భద్రత కూడా పెరుగుతుందని నాయకులు తెలిపారు ముఖ్యంగా మహిళలు వృద్ధులు విద్యార్థులు వాహన దారులకు రహదారులపై మెరుగైన వెలుతురు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గూడూర్ ఉప సర్పంచ్ మీసాల ఆరోగ్యం, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పెండ్లి మడుగు రాజ్ గౌడ్,మల్లాపూర్ సర్పంచ్ చిట్టేడి నరసింహారెడ్డి గూడూరు మాజీ ఎంపీటీసీ మోడీ దర్శన్ ,మక్తగూడ ఉపసర్పంచ్ ఎలుగని రాములు గౌడ్,మీసాల సదానంద,వార్డు సభ్యులు,అరవింద్ గౌడ్,బోకుల రాజు,పాపిరెడ్డి, జయేందర్ రెడ్డి,దామోదర్ రెడ్డి,దయానంద రెడ్డి, రాజేష్,దశరత నాయక్, మక్తగూడ మాజీ సర్పంచ్ రాజు , మల్లాపూర్ తండా మాజీ సర్పంచ్ రవి నాయక్ ,పి లింగం గౌడ్, పి కుమార్ గౌడ్ మైలారం నరేందర్,మైలారం రవి బ్యాగరి,పోచయ్య, వెంకటేష్,దయ్యాల పాండు,చందర్ నాయక్, గోపాల్ నాయకు నరేష్ నాయక్,రవి,బీటెక్ రాందాస్, యువజన నాయకులు యూత్ సభ్యులు గూడూరు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ లీగల్,హ్యుమన్ రైట్స్,ఆర్టీఐ డిపార్ట్మెంట్ కన్వీనర్ దేశాల దివ్యశ్రీని సన్మానం

**శంషాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు రాచమల్ల సురేష్.**



రాజేంద్రనగర్,జులై 31(నేటి శుభోదయ) : టీపీసీసీ లీగల్,హ్యుమన్ రైట్స్,ఆర్టీఐ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ గా నియమితులైన దేశాల దివ్య శ్రీని శుక్రవారం శంషాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు రాచమల్ల సురేష్ సన్మానించారు.రాజేంద్రనగర్ ఇంద్రారెడ్డి నగర్ లో దేశాల దివ్యశ్రీ నివాసంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో దివ్యశ్రీ తండ్రి ఆర్టీఐ కమిషనర్ దేశాల భూపాల్,విశ్వనాథం,చింటులు ఉన్నారు.

## సీనియర్ అసిస్టెంట్ శోభారాణికి ఘన సన్మానం



నేటిశుభోదయ: తలకొండపల్లి తలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా సుదీర్ఘకాలం సేవలందించిన బి.శోభారాణి శనివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఆమెకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం. సీతారావమ్మ, ఎంపీవో ఎన్. లఖ్‌పతి నాయక్,సూపరింటెండెంట్ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్‌తో పాటు పంచాయతీ కార్యదర్శులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.శోభారాణిని శాలువాలు,పూలమాలలతో ఘనంగా సత్కరించి, ఆమె సేవలను కొనియాడారు.విధి నిర్వహణలో శోభారాణి చూపిన అంకితభావం, బాధ్యతాయుత సేవలు అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆమె శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- కొందుర్గు మండలంలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జులై 31
రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొందుర్గు మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో కల్యాణలక్ష్మి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షపాతం పరిస్థితులు మారే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించి, మండలంలోని పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ అజం అలీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోగూరి పురుషోత్తం రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జితేందర్, దామోదర్ రెడ్డి, గోవర్ధన్ గౌడ్, మల్లేష్ గౌడ్, బ్యాటరి కృష్ణారెడ్డి, రాములు గౌడ్, కేకే కృష్ణ, సర్పంచ్‌లు విక్రమ్, అంజి, రాజ్‌కుమార్, రమేష్, ప్రభాకర్, అశోక్, యాదయ్య, మల్లయ్య, రామస్వామి, మనయ్య, నర్సింలు, గోపాల్, రాజేందర్ గౌడ్, జంగయ్య, జీపీఓలు హరీష్, నరేష్, శ్రీకాంత్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు..

# కొప్పునూరు కళ్లెం.. జూపల్లి అక్రమ కక్ష!

- 116 ఎకరాల ఉమ్మడి 'పెద్దనట్టు' భూమి దక్కకుండా కాంగ్రెస్ కుట్రలు
- దాంగట్ల సుబ్బన్న వారసుల ఆక్రమణలకు స్థానిక నేతల వత్తాసు
- జీవో 99తో గ్రామానికి తీవ్ర అన్యాయం: అఖిలపక్ష రౌండ్ టేబుల్ భేటీలో ఫైర్
- రైతులు, ప్రజాప్రతినిధులపై 10 అక్రమ కేసులు బనాయించి వేధింపులు
- పాస్‌పోర్టులు సీజ్ అవ్వడంతో విదేశాల్లోని పిల్లలను చూడలేని దుస్థితి






చిన్నంబావి, జూలై 31:(నేటి శోభోదయ)
వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామ ప్రజల సమిష్టి ఆస్తి అయిన 116 ఎకరాల 10 గుంటల ఉమ్మడి భూమిపై కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు కన్నేశారని అఖిలపక్ష నాయకులు, కొప్పునూరు గ్రామ రైతు కమిటీ ప్రతి నిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిధ్యంలో కొప్పునూరు ప్రజల సమిష్టి భూమిని ఇండస్ట్రియల్ పార్క్ పేరిట స్వాధీనం చేసుకునేందుకు జీవో నంబర్ 99ని తెచ్చి గ్రామానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. శుక్రవారం చిన్నంబావి మండల కేంద్రంలోని సునీత ఫంక్షన్ హాల్‌లో కొప్పునూరు గ్రామ రైతు కమిటీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ, సీపీఎం పార్టీల ప్రతినిధులతో భారీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

### దాంగట్ల సుబ్బన్న వారసుల ఆక్రమణలు - కాంగ్రెస్ నేతల కుట్రలు:

సమావేశంలో బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు కేసీరెడ్డి వెంకటరమణమ్మ, చిన్నారెడ్డి గ్రామ పెద్దలు మాట్లాడుతూ... 1968లోనే తమ పూర్వీకులు ముందుచూపుతో పశువులు, గొర్రెల మేత కోసం జటప్రోలు గ్రామ శివారులోని 116 ఎకరాల 10 గుంటల "పెద్దనట్టు" భూమిని బ్రాహ్మణ పూజారి వద్ద కొనుగోలు చేశారని తెలిపారు. గత 60-70 ఏళ్లుగా ఆన్‌లైన్ రికార్డుల్లోనూ కొప్పునూరు ప్రజల ఉమ్మడి పట్టా భూమిగానే నమోదై ఉందన్నారు. అయితే, పూర్వకాలంలో నందికోట్కూరు తాలూకా దాంగట్ల గ్రామం నుంచి ఇక్కడికి బ్రతుకుదెరువు కోసం వచ్చిన సుబ్బన్న వారసులు, అక్రమంగా రికార్డులను ట్యాంపరింగ్ చేసి ఆ భూమి తమదేనంటూ కుట్రలు పన్నుతున్నారని బహిర్గతం చేశారు. ఈ అక్రమాలకు కొప్పునూరు గ్రామానికి చెందిన కొందరు కాంగ్రెస్ నాయకులు, మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అనుచరులు స్వార్థప్రయోజనాల కోసం నేరుగా సహకరిస్తూ ఊరి ఆస్తిని దక్కకుండా చేస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

### అక్రమ కేసులు.. పాస్‌పోర్టుల సీజ్ వేధింపులు

సమిష్టి ఆస్తిని రక్షించుకునేందుకు పోరాడుతున్న కొప్పునూరు గ్రామానికి చెందిన రైతు కమిటీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులపై రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఒక్కొక్కరిపై 8 నుండి 10కి పైగా అక్రమ కేసులు బనాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. దంగట్ల ఆక్రమణదారుల కబ్జాలను అడ్డుకున్నందుకే తమపై కోర్టుల్లో కేసుల మీద కేసులు వేసి వేధిస్తున్నారన్నారు. ఈ కుట్రల వల్ల పాస్‌పోర్టులు కూడా రాకుండా సీజ్ అవ్వడంతో విదేశాల్లో ఉన్న తమ పిల్లలను చూసేందుకు వెళ్లలేక మానసిక నరకాన్ని అనుభవిస్తున్నామని వాపోయారు.

### 30 ఏళ్లలో లేని అభివృద్ధి ఇప్పుడొచ్చిందా?:

### జూపల్లిపై ధ్వజం

గత 30 ఏళ్లుగా నియోజకవర్గంలో లేని అభివృద్ధి ఇప్పుడు కొప్పునూరు ప్రజల పశుగ్రాస భూములను లాక్కొని చేస్తానంటే ఎలా నమ్మాలని స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావును నిలదీశారు. గతంలో "ఇది ప్రజల ఉమ్మడి ఆస్తి" అని చెప్పిన జూపల్లి కృష్ణారావు, ఇప్పుడు అధికారంలోకి రాగానే జీవో 99 తెచ్చి రైతుల పొట్టగొట్టడం ఏంటని ప్రశ్నించారు. మంత్రికి కొప్పునూరు ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే సమిష్టి భూమి కోసం పోరాడుతున్న వారిపై ఉన్న అక్రమ కేసులన్నింటినీ ఎత్తివేయించాలని, భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసి కొప్పునూరు ప్రజలకు పూర్తి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. యువత వెంటే అఖిలపక్షం: ఊరి ఆస్తిని కాపాడుకునేందుకు కొప్పునూరు యువత ముందుకు రావాలని, వారికి అఖిలపక్షంగా పూర్తి రక్షణగా ఉంటామని నాయకులు పిలుపునిచ్చారు. జీవో 99 రద్దు చేసే వరకు బీఆర్ఎస్, బీజేపీ, వామపక్షాల ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని, ఇండస్ట్రియల్ పార్క్ కావాలంటే వేరే ప్రభుత్వ భూమిని కేటాయించుకోవాలని స్పష్టం చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

# భారీ వర్షాలకు కూలిన ఇల్లు పరిశీలించిన తహసీల్దార్ సర్పంచ్ భరోసా



నేటిశుభోదయప్రతినిధి, నిజామాబాద్ రూరల్ ధర్పల్లి జులై 31:
ధర్పల్లి మండల పరిధిలోని మరియా తండా పంచాయతీ దమ్మన్నపేట తండాలో కురిసిన భారీ వర్షాలకు కేతావత్ ఏనా అనే వ్యక్తికి చెందిన ఇల్లు ధ్వంసమై కూలిపోయింది. భారీ వర్షాల కారణంగా కూలిపోయిన ఇళ్లను ఎమ్మార్వో టీ.శాంత పరిశీలించారు. బాధిత కుటుంబాలతో మాట్లాడి జరిగిన నష్టంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం నష్టాన్ని అంచనా వేసి నివేదికను ఉన్నత అధికారులకు పంపిస్తామని ఆమె తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పంచాయతీ సర్పంచ్ గుగ్లోత్ జ్యోతి గణేష్ శనివారం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఇల్లు కూలిపోయి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న బాధిత కుటుంబాన్ని ఆమె పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున వెంటనే తగిన పరిహారం అందేలా అధికారులతో మాట్లాడుతామని తెలపడమే కాకుండా, రాబోయే రోజుల్లో పంచాయతీ పరిధిలో 'ఇందిరమ్మ ఇల్లు' వచ్చేలా ప్రత్యేకంగా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, విడీసీ (ఎణజ) సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చిరుజల్లుకే కుంగిన నాణ్యత



### మేడేపల్లి కొత్త వంతెన వద్ద కుంగిన బ్రిడ్జి

### కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం.

ఏన్కూర్. నేటి శుభోదయ: లక్షల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన రహదారి చిన్నపాటి వర్షానికే కుంగిపోవడం అధికారుల పర్యవేక్షణ లోపానికి, నిర్మాణంలో నాణ్యతారాహిత్యానికి అద్దం పడుతోంది. మండల పరిధిలోని మేడేపల్లి వద్ద నూతనంగా నిర్మించిన వంతెనకు అనుసంధానంగా వేసిన రహదారి చిన్నపాటి వర్షానికే దెబ్బతినడం పనుల ప్రమాణాలపై తీవ్ర సందేహాలను రేకెత్తిస్తోంది. నిర్మాణం పూర్తయిన కొద్దిరోజులకే ఈ దుస్థితి తలెత్తడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించారా! అధికారులు సరిగా తనిఖీలు చేశారా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభంలోనే రహదారి పరిస్థితి ఇలా ఉంటే, రానున్న రోజుల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే నాణ్యతను పాటిస్తూ మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

# వర్షంలోనూ లైన్ 'క్లియర్'

### రేపల్లెవాడ - మేడిపల్లి బ్రిడ్జ్ వద్ద నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు.



ఏన్కూర్, నేటి శుభోదయ:
కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్క చేయకుండా, ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సౌకర్యాన్ని అందించేందుకు విద్యుత్ శాఖ సిబ్బంది అంకితభావంతో శ్రమిస్తున్నారు. ఏన్కూర్ మండలం, రేపల్లెవాడ, మేడిపల్లి గ్రామాల మధ్య నూతనంగా నిర్మించిన బ్రిడ్జ్ ఎత్తు పెరగడంతో, రహదారిపై వెళ్లే వాహనాలకు విద్యుత్ తీగలు తగిలే ప్రమాదం పొంచి ఉంది. ఈ ముప్పును పసిగట్టిన విద్యుత్ అధికారులు, ప్రతికూల వాతావరణంలోనూ యుద్ధప్రాతిపదికన చర్యలకు శ్రీకారం చుట్టారు. ప్రమాద నివారణే ధ్యేయంగా పాత స్తంభాల స్థానంలో భారీ ఎత్తు కలిగిన నూతన విద్యుత్ స్తంభాలను జేసీబీల సహా యంతో అమర్చారు. వర్షంలోనూ ప్రాణాలను సైతం పణంగా పెట్టి, రహదారి భద్రతతో పాటు నిరంతర విద్యుత్ సరఫరా కోసం క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్న విద్యుత్ శాఖ సిబ్బంది సమయస్ఫూర్తిని, కృషిని స్థానిక గ్రామీణులు, వాహనదారులు విశేషంగా అభినందిస్తున్నారు.

# రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న ఆర్.వెంకటేశ్ ను సన్మానించిన బిజెపి నాయకులు




రాజేంద్రనగర్,జులై 31(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా నియమితులైన స్టేషన్ హౌస్ ఇన్స్పెక్టర్ ఆర్.వెంక టేశ్‌ను భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి,రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి పొన్నమోని మల్లేష్ యాదవ్, రంగారెడ్డి జిల్లా బిజెపి ఆఫీస్ సెక్రెటరీ సాబాద విజయ్ కుమార్,రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కాకులారం కృష్ణ,కిట్టు,అత్తాపూర్ డివిజన్ పూర్వ అధ్యక్షులు స్టార్ చిన్న శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# హోన్నాజిపేట జెడ్పీ హైస్కూల్, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ



నేటి శుభోదయ ప్రతినిధి, నిజామాబాద్ రూరల్ ధర్పల్లి జులై 31: ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో అందించే ఆహారం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని ధర్పల్లి మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)బి.మారుతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన హోన్నాజిపేట గ్రామపంచాయతీ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. వంట శాలలోని పరిశుభ్రతను, విద్యార్థులకు వడ్డిస్తున్న భోజన నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, చిన్నారులకు అందిస్తున్న పోషకాహార పంపిణీ, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సక్రమంగా అందాలని, ఎలాంటి అలసత్వం వహిం చకుండా నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. విద్యార్థులకు, చిన్నారులకు పరిశుభ్రమైన వాతావరణంలో పుష్టికరమైన ఆహారం అందించేలా ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# 3న అగాధ ట్రైలర్ విడుదలకు సన్నాహాలు




సీనియర్ దర్శకుడు, నిర్మాత ఎంఎస్ రాజు మరోసారి దర్శకుడిగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం 'అగాధ'. మిస్టికల్ డివైన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రలో నటిస్తుండగా, ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. తాజాగా ఈ సినిమా ట్రైలర్ విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఆగస్టు 3 మధ్యాహ్నం 12 గంటలకు 'అగాధ' ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. ఈ ట్రైలర్ ద్వారా సినిమా కథ, ఆధ్యాత్మిక నేపథ్యం, మిస్టరీ ఎలిమెంట్స్‌పై మరింత స్పష్టత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. విడుదలకు ముందే ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచేలా ట్రైలర్ ఉండబోతుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బలుసు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, అజయ్ కెఆర్ సమర్పిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలను ఎంఎస్ రాజు స్వయంగా నిర్వహించడం విశేషం. తన కెరీర్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాలు అందించిన ఆయన, ఈసారి విభిన్నమైన ఆధ్యాత్మిక థ్రిల్లర్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్లతో పాటు శ్రవణ్ రెడ్డి, ఉల్కా గుప్తా, జోవికా విజయ్ కుమార్, సిజ్జు, రోషన్, శ్రేయా రాణి రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రతి పాత్రకూ కథలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని చిత్రబృందం చెబుతోంది. భారీ స్థాయిలో రూపొందిన 'అగాధ' చిత్రం ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఒకేసారి విడుదల కానుండటంతో ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో తీసుకురాబోతున్నారు. ఇప్పటికే ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసిన చిత్రబృందం, ట్రైలర్ విడుదల అనంతరం మరింత దూకుడుగా ప్రమోషన్స్ నిర్వహించనుంది. మిస్టరీ, ఆధ్యాత్మికత, థ్రిల్లింగ్ అంశాల సమ్మేళనంగా తెరకెక్కిన ఈ చిత్రం ఎంఎస్ రాజుకు దర్శకుడిగా మరో విజయాన్ని అందిస్తుందా అనే ఆసక్తి సినీ అభిమానుల్లో నెలకొంది.

# CINEMA




# దీపావళి బరిలో సూర్య 47 మూవీ

కథానాయకుడు సూర్య ఇటీవలే 'కరుప్పు' సినిమా విజయంతో తదుపరి చిత్రాల విషయంలో జోరు పెంచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వచ్చే నెల ఆయన... మమితా బైజు ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాతో ప్రేక్షకుల్ని మరోసారి పలకరించనున్నారు. అయితే తాజాగా సూర్య, కథానాయిక నజ్రియా జంటగా రూపొందుతున్న 'సూర్య 47' చిత్రం కూడా విడుదల తేదీని ఖరారు చేసుకున్నట్లు తెలిసింది. 'ఆవేశం' ఫేమ్ జీతూ మాధవన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని చిత్రబృందం దీపావళికి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తుందట. దీపావళికి విడుదల ఖరారైతే ఈ ఏడాది సూర్య ఖాతాలో మూడు చిత్రాలు చేరనున్నాయి. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో నస్లేన్ కీలకపాత్ర పోషిస్తున్నాడు.

# వారణాసి వాయిదా ప్రచారాలకు చెక్




దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా మెగా ప్రాజెక్ట్ వారణాసిపై గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో వినిపిస్తున్న వాయిదా ప్రచారాలకు ఫుల్ స్టాప్ పడింది. ఈ సినిమా ప్రకటించిన తేదీకే విడుదల కానుందని చిత్ర యూనిట్‌కు చెందిన విశ్వసనీయ వర్గాలు స్పష్టం చేసినట్లు సమాచారం. దీంతో అభిమానుల్లో నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'వారణాసి' ఒకటి. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా జోనాస్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ ముగ్గురు స్టార్‌ల కలయికతో పాటు రాజమౌళి దర్శకత్వం కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల ఈ సినిమా విడుదల వాయిదా పడే అవకాశం ఉందంటూ సోషల్ మీడియాలో పలు కథనాలు వైరల్ అయ్యాయి. భారీ విజువల్ ఎఫెక్ట్స్, విస్తృత స్థాయిలో జరుగుతున్న నిర్మాణ పనుల కారణంగా విడుదల తేదీ మారొచ్చని ప్రచారం జరిగింది. అయితే చిత్ర యూనిట్ వర్గాల సమాచారం ప్రకారం అలాంటి పరిస్థితి ఏదీ లేదని, సినిమా ముందుగా ప్రకటించినట్లుగానే 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని తెలుస్తోంది. ప్రస్తుతం సినిమా షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రణాళిక ప్రకారమే కొనసాగుతున్నాయని సమాచారం. ఇప్పటికే కీలక షెడ్యూళ్లు పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చిత్రబృందం పని చేస్తోందని తెలుస్తోంది. 'వారణాసి' విడుదలకు ఇంకా 250 రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో అభిమాను ల్లో ఉత్సాహం మరింత పెరిగింది. రాజమౌళి ప్రతి సినిమాను అంతర్జాతీయ స్థాయిలో రూపొందించే తీరు, మహేష్ బాబు తొలిసారి ఆయన దర్శకత్వంలో నటిస్తుండటం, ప్రియాంక చోప్రా రీఎంట్రీ వంటి అంశాలు ఈ చిత్రాన్ని మరింత ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. భారీ బ్జడెట్‌తో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రూపొందుతున్న ఈ చిత్రం భారతీయ సినిమా స్థాయిని మరో మెట్టుకు తీసుకెళ్తుందనే అంచనాలు ఉన్నాయి. విడుదల తేదీపై స్పష్టత రావడంతో ఇకపై చిత్రబృందం నుంచి టీజర్, పోస్టర్లు, ఇతర ప్రచార కార్యక్రమాలకు సంబంధించిన వరుస అప్‌డేట్లు వచ్చే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# రామాయణ మూవీలో డ్రెస్సింగ్‌పై సోషల్ మీడియాలో రచ్చ

బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణం' ట్రైలర్ విడుదలైనప్పటి నుంచీ పలు అంశాలపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. తాజాగా ఈ చిత్రంలో రాణి కైకేయి పాత్రలో నటిస్తున్న ప్రముఖ నటి లారా దత్తా తొలి లుక్‌పై నెటిజన్లు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. త్రేతాయుగంలో సాగిన పురాణ గాథ ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమాలో, లారా దత్తా ధరించిన మోడ్రన్ డిజైనర్ బ్లౌజ్, స్టైలిష్ హెయిర్‌స్టైల్ పట్ల పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. త్రేతాయుగ కాలానికి తగినట్లుగా కాకుండా, ప్రస్తుత కాలానికి తగ్గట్టుగా నీట్‌గా కుట్టిన డిజైనర్ బ్లౌజ్, హెయిర్, సెలూన్ స్టైల్ హెయిర్‌స్టైల్‌తో లారా కనిపించడంపై విమర్శలు వస్తున్నాయి. త్రేతా యుగంలో ప్లెయిన్ రా సిల్క్ చీరలు, హెవీ స్టోన్ ఎంబ్రాయిడరీ, కాంట్రాస్ట్ బ్లౌజ్‌లు ఎవరూ డిజైన్ చేసేవారు? అంటూ కొందరూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇక లారా దత్తా లుక్ చూస్తుంటే రామాయణంలా కాకుండా, ఏవో ఏక్తా కపూర్ టీవీ సీరియల్ షూటింగ్‌లో పాల్గొన్నట్లుగా ఉందని మరికొందరు కామెంట్ చేశారు. ఇక సినిమా మేకర్స్ తీసుకున్న ఈ సృజనాత్మక స్వేచ్ఛ, కాస్ట్యూమ్ డిజైన్ పై వస్తున్న విమర్శలపై చిత్ర యూనిట్ ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి! మహర్షి వాల్మీకి రామాయణం, తులసీదాస్ రామచరితమానస్ ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి నితీష్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా, నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నారు. ఈ భారీ బడ్జెట్ చిత్రంలో రణబీర్ కపూర్, యశ్, సాయి పల్లవి, రవి దూబే, అరుణ్ గోవిల్, వివేక్ ఒబెరాయ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా 2026 దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.






# తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే నటనలో అడుగుపెట్టా

అందాల తార ప్రీతి ముకుందన్ అంతరంగం తాను నటనని కెరీర్‌గా ఎంచుకోవడానికి తల్లిదండ్రుల ప్రోత్సాహమే కారణమని అందాల తార ప్రీతి ముకుందన్ అభిప్రాయపడింది. ఇటీవల 'బ్లాస్ట్', 'హృదయం మురళీ'లాంటి చిత్రాలలో వైవిధ్యమైన పాత్రల్లో కనిపించి ఆకట్టుకుంది ప్రీతి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన మొదటి ఆడిషన్‌కు సంబంధించిన ఓ ఆసక్తికర సంగతిని పంచుకుంది. మా ఫ్యామిలీలో అందరం చదువుపైనే ఎక్కువ దృష్టి పెట్టే వాళ్లం. మా వాళ్లు చదువులో నన్ను ఎంతగా ప్రోత్సహించేవారో.. నేను నా మనసుకు నచ్చినట్టు కూడా నడుచుకోవాలని అంతే పట్టుదలతో ఉండేవారు. అందుకే కెరీర్ ప్రారంభంలో కొంత కాలం మోడలింగ్ చేశాను. 18 ఏళ్ల వయసులోనే నాకు ఓ చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. అప్పుడు నటనపై నాకంత నమ్మకం లేక ఆడిషన్ ఇవ్వలేనని చెప్పేశా. కానీ మా అమ్మానాన్న 'నువ్వు ఇది ఎందుకు ప్రయత్నించకూడదని ఆడిషన్‌కు వెళ్లమని ప్రోత్సహించారు. దాంతో ఆడిషన్‌లో నా వంతు నేను ప్రయత్నించాను కానీ, ఆ పాత్ర దక్కలేదు. కానీ నా తల్లిదండ్రులు నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపిన క్షణమది. చిత్రపరిశ్రమ ఓ కొత్త ప్రపంచం. మా వాళ్లకి దాని గురించి ఏ మాత్రం తెలియదు కానీ, మనసుకి నచ్చింది చేయమని చెప్పడంతోనే నా ప్రయాణం మొదలైంది. ఆ తర్వాతే నెమ్మదిగా నటన పట్ల అభిరుచి పెరిగి, సినిమాని ప్రేమించడం మొదలు పెట్టానని అంది.





Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620